మరోసారి గెలుపు సాధించిన బీరం విద్యార్థులు

విశాలాంధ్ర - చెన్నూరు : సి.బిఎస్.ఇ సౌత్ జోన్, క్లస్టర్స్ అండర్- 19 కో..కో ఆటలో గెలుపొందిన బీరం శ్రీధర్ రెడ్డి విద్యార్థులు. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ లోని సాయి ప్రకాష్ విద్యానికేతన్ స్కూల్‌లో నిర్వహించిన కో..కో పోటీల్లో కడప జిల్లా, ఖాజీపేట మండల పరిధిలోని బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల విద్యార్థులు జాతీయస్థాయి సౌత్ జోన్ క్లస్టర్స్‌లో గెలిచి మూడవ స్థానాన్ని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల అధినేత బీరం సుబ్బారెడ్డి, చైర్పర్సన్ సరస్వతమ్మ లు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు కోకో పోటీల్లో గెలిచి బీరం విద్యాసంస్థల కీర్తి పతాకాన్ని ఎగురవేశారన్నారు.మరియు వరుసగా తమ విద్యార్థులు సాధిస్తున్న విజయాలకు వారు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ విజయోత్సాహంలో విద్యాసంస్థల డైరెక్టర్ బీరం స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు ఏ ఆటలో గెలుపు సాధించాలన్న ప్రత్యేక శిక్షణ అవసరం అన్నారు.అటువంటి శిక్షణ తమ పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయులు, పిల్లలకు మెలకువలతో కూడిన శిక్షణ ఇస్తారు అని వారు కొనియాడారు. గెలిచిన విద్యార్థులను మరియు శిక్షణ ఇచ్చిన పిఈటిలను వారు మెచ్చుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతా, కళాశాల ప్రిన్సిపల్ హేమ్ చందర్ మరియు పియిటిలు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ అవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వేంపల్లె: ఈ నెల 31వ తేదన నిర్వహించనున్న ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని ఏఐటీయుసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి.బాదుల్లా పిలుపునిచ్చారు. వేంపల్లెలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారత దేశంలో 1920 అక్టోబర్ 31న నేటి వాణిజ్య రాజధాని ముంబై నగరంలో ఆవిర్భవించిన ఏఐటీయూసీ దేశానికి సంపూర్ణస్వతంత్రం ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వంతో పాటు కార్మికహక్కుల పరిరక్షణ ఆశయంగా పనిచేయడం ప్రారంభించిందన్నారు. ఆవిర్భావ దినోత్సవం నాడు జిల్లా వ్యాప్తంగా జెండాలు ఆవిష్కరించి సభలు, సమావేశాలు, ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో భువన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు రామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ దస్తగిరి, కోశాధికారి నాగేశ్వరరావు, నాయకులు ఆంజనేయులు, రవి,బ్రహ్మయ్య, హుస్సేన్ లు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్ నిర్మాణాలపై వెంటనే దృష్టి పెట్టాలి: చైర్మన్

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీలోని 11 సచివాలయాలకు సంబంధించిన టౌన్ ప్లానింగ్ సెక్రటరీలతో ఇవాళ జరిగినటువంటి సమావేశంలో మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర మాట్లాడుతూ ప్లాన్ అప్రూవల్ కోసం వచ్చే ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా వాళ్లని సచివాలయాల చుట్టూ తిప్పుకోకుండా ప్లాన్ అప్రూవల్ లు ఇవ్వాలని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా అక్రమ లేఅవుట్ నిర్మాణాలపై దృష్టి పెట్టి వాటిని అడ్డుకోవాల్సిందిగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో టి పి ఓ శిరీష మరియు సచివాలయ టౌన్ ప్లానింగ్ సెక్రటరీస్ పాల్గొనడం జరిగింది.

ఇంటాక్ రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలలో బాలవికాస్ విద్యార్థులకు ద్వితీయ బహుమతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప ఇంటాక్ చాప్టర్ వారు నిర్వహించిన వారసత్వం అనే అంశంలో కడప జిల్లా స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన బాలవికాస్ విద్యార్థులు విశాల్, రిహర్షితలు శనివారం గుంటూరులోని భారతీయ విద్యాభవన్‌లో జరిగిన ఇంటాక్ రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి గెలుపొందారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు విశాల్, రిహర్షితలను బాలవికాస్ డైరెక్టర్ గంగయ్య, కరస్పాండెంట్ సుబ్బరాయుడు, ఉపాధ్యాయ బృందంతో పాటు ఇంటాక్ కన్వీనర్ లయన్ చిన్నపరెడ్డి, కమిటీ సభ్యులందరు అభినందించారు.

ఒంటిమిట్టలో వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయాలి

టీడీపీ సాధికారత రాష్ట్ర కమిటీ కార్యదర్శి మీనుగ వెంకటరమణ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : దక్షిణ భారతదేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఒంటిమిట్ట కోదండరామాలయ పరిసర ప్రాంతాల్లో రామాయణం రచించిన మహర్షి వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయాలని వాల్మీకి టీడీపీ సాధికారత రాష్ట్ర కమిటీ కార్యదర్శి మీనుగ వెంకటరమణ అన్నారు. శనివారం శ్రీ మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మీనుగ వెంకటరమణ పూలమాల వేసి నారికేళం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వాల్మీకి రామాయణాన్ని రచించాడని ఆయనను స్మరించుకునేందుకు ఒంటిమిట్ట మండంలోని రామాలయ పరిసర ప్రాంతాల్లో వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఇది పర్యాటక ప్రాంతం కావున ఎంతో మంది వస్తారని గతంలో మాజీ మంత్రి వీరారెడ్డి కడపలో ట్రాఫిక్ పోలీసుస్టేషన్ ఎదురుగా వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉన్నం కిరణ్‌స్వామి, మామిళ్ల ఈశ్వరయ్య, లాయర్ రామదాసు, ఒంటిమిట్ట బీసీ నాయకులు అయ్యావారయ్య, ఆలూరి వెంకటసుబ్బయ్య, పలుకూరి సుబ్బరామయ్య, కత్తి అయ్యవారయ్య, రమణ, మైనార్టీ నాయకులు షఫీ, తెలుగు యువత నాయకులు భువనాసి రాంప్రసాద్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అరుణాచలంలోని పంచ లింగాల దర్శనం వద్ద అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర - కమలాపురం : అరుణాచలం పరమశివుడి మహా పుణ్యక్షేత్రం లోకాశీభట్ల సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం. శనివారం.తమిళనాడు రాష్ట్రములో ఎంతో ప్రసిద్ధి గాంచిన అరుణాచలంలో జయవారాహి సేవ ఫౌండేషన్ అధ్యక్షులు కాశీభట్ల సాయినాథ్ శర్మ బెంగళూరు నగరానికి చెందిన మతి వెంకట సుబ్బమ్మ బన్నూర్ శ్రీధర్ సహకారంతో అరుణాచల పట్టణంలోని పంచ లింగాల దర్శనం సమీపంలో వద్ద మహా అన్నదాన కార్యక్రమం యువ నాయకుడు కాశిభట్ల మణికంఠ శర్మ జయవారాహి ఫౌండేషన్ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చీనీకాయల టన్ను ధర రూ.40వేలు: చైర్మన్

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో శనివారం చీనీకాయల టన్ను ధర రూ.40600లు పలికినట్లు చైర్మన్ చిన్నప్ప వెల్లడించారు. మార్కెట్‌కు 47.94 టన్నులు శనివారం వచ్చాయన్నారు. కాగా చీనీకాయలకు సంబంధించి కనిష్ట ధర రూ.17వేలు, మధ్యస్త ర రూ.27వేలు, గరిష్ట ధర రూ.40600లు పలికిందన్నారు. చీనీకాయల క్రయ, విక్రయాలలో పారదర్శకత పాటించామన్నారు. గ్రేడింగ్ ఆధారంగా చీనీకాయలకు ధర నిర్ణయించడంతో రైతులు కూడా సంతృప్తిని వ్యక్తంచేశారన్నారు. చీనీ రైతులకు అవసరమైన వసతులు కూడా కల్పించామన్నారు. ముమ్ముందు మరింత ధర పలుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

వైసీపీ అనుచరిడిపై కత్తితో దాడి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అనుచరుడు బెనర్జీపై భరత్ అనే వ్యక్తి కత్తితో తీవ్రంగా దాడి చేసి పరారైనట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అనుచరుడు బెనర్జీ తన ద్విచక్ర వాహణంలో గాంధీరోడ్డులోని మదూరు కాలువ ద్దకు రాగానే భరత్ అనే వ్యక్తి ద్విచక్ర వాహణంలో వచ్చి బెనర్జీ తలపై వేట కొడవలితో విచక్షణా రహితంగా నరికి అక్కడి నుండి తన ద్విచక్ర వాహణంలో పరారు అయ్యాడు. తీవ్రంగా గాయపడిన బెనర్జీని చికిత్సనిమిత్తం ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ఈ దాడి వ్యక్తిగత కారణాల వల్ల జరిగిందా లేక రాజకీయంగా దాడి జరిగిందా అన్న కోణంలో విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనా స్థలాన్ని డీఎస్పీ నాగరాజు పరిశీలించి ఎస్ఐని అడిగి వివరాలు తెలుసుకున్నారు.

వరి పంటను దోమపోటు నుండి రక్షించుకోవాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రైతులు వరి పంటను ఆకుముడత, దోమపోటు నుండి రక్షించడానికి తగిన మందులు పిచికారి చేయాలని మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని సోమిరెడ్డిపల్లె, గొడ్లవీడు గ్రామ సచివాలయాలను, ఆర్బీకే కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్బంగా ఆయన పలు రైతులకు సంబంధించిన వరి పంటల క్షేత్రాలను పరిశీలించారు. ఆకు ముడత దోమపోటు ఆశించినట్లు గమనించాలని తెలిపారు. ఆకు ముడత నివారణకు 20ఎస్‌వి ఎకరానికి 60మిల్లీ లీటర్లు మందులు వాడాలని, చెరపట్ల దశలో అయితే కార్‌టాప్ హైడ్రోక్లోరైడ్ రెండు గ్రాములు కలిపి పిచికారి చేయాలని తెలిపారు.

హౌసింగ్ కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసు పెట్టండి

హైవే బాధితులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయండి - అధికారులకు సహకరించని వాలంటీర్లను తొలగించండి

మండల సమావేశంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

విశాలాంధ్ర - చెన్నూరు : జగనన్న హౌసింగ్ కాలనీలో సకాలంలో ఇల్లు కట్టని కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అలాగే జాతీయ రహదారి విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, అధికారులకు సహకరించని వాలంటీర్లను తొలగించాలని కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఇల్లు కట్టకుండా మధ్యలోనే ఆపేసి స్పందించని కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేయాలని హౌసింగ్ అధికారులను, స్థానిక ఎస్సైకి ఆదేశించారు. 497 మంది ఇంటి కోసం 30 వేల రూపాయలు డబ్బులు కట్టారని వారివి కూడా మధ్యలోనే ఆపేసి పూర్తిగా నిర్మాణం చేయకుండా ఉన్న కాంట్రాక్టర్ పై అధికారులు చర్యలు తీసుకొని త్వరగా పూర్తి చేయాలని కోరారు. అలాగే ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న జాతీయ రహదారిలో ఇల్లు కోల్పోయిన బాధితులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు ఏ ప్రభుత్వ పథకం అందాలన్న అది వాలంటీర్ల ద్వారానే అందుతున్నాయని అలాంటి వాలంటీర్లు అధికారులకు స్పందించకుంటే వెంటనే వారిని తొలగించాలన్నారు. చెన్నూరు గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి చాలా ఇరుకుగా ఉన్నందువల్ల దానిని వెడల్పు చేయాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని, ఉన్న ప్రభుత్వ భూమిలో కార్యాలయాలు నిర్మించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అందించడంలో ప్రజాప్రతినిధులు అధికారుల సహకారం మరువలేనని, ఇలాగే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేందుకు కృషి చేయాలని అందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న), సొసైటీ అధ్యక్షుడు అల్లి శ్రీరామమూర్తి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సొంటం నారాయణరెడ్డి, చెన్నూరు సర్పంచ్ కళ్యాణ్, ముమ్మడి సుదర్శన్ రెడ్డి, ఎంపీటీసీలు నాగిరెడ్డి, కోఆప్షన్ నెంబర్ వారిష్, అధికారులు తహసిల్దార్ పఠాన్ అలీ ఖాన్, ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ, పంచాయతీరాజ్ డి ఈ మురళి, ఈవోపీఆర్డీ సురేష్ బాబు, విద్యుత్ ఏఈ రామలింగారెడ్డి, డాక్టర్ చెన్నారెడ్డి, ఏపిఎం గంగాధర్, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

48 వ డివిజన్లో 150 కుటుంబాలు టిడిపి పార్టీలో చేరిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ట్రాన్స్ జెండర్స్ అనగా హిజ్రాలు హసిని ఆధ్వర్యంలో 50 కుటుంబాలు టీడీపీలో చేరాయి. సారిక, జానకి, జోధా, దివ్య, అక్షర, పింకీ, కుసుమా, సమంత, లిప్సిక సలోని, సబియా, సమంత, కుట్టి, ప్రియాంక, లిప్సిక, రమ్య, యాస్మిన్, వాణి, మేరీ, దోయా, తాహిదా, రమణి, సన, సౌందర్య, శరణ్య వీరందరూ బాబా ఆధ్వర్యంలో దాదాపు 100 కుటుంబాలు నాయన పల్లె వంశీ, సన్నీ, భరత్, వెంకట్, శాంత, ప్రభు, ఆనంద్, సాయి, కళ్యాణ్, భరత్ కుమార్, ఉదయ్, వీరయ్య, వినోద్, కాంతు, వీరాంజి, కన్నా, నితీష్, పోలేరి, నాగన్న, గౌస్ పీరు, రఫీ, చంద్ర రవీంద్ర, గౌడ్, చంద్ర నాయక్, రవీంద్ర నాయక్, హనుమంత్ నాయక్, అన్వర్ భాష, ఓబులయ్య, వెంకటయ్య, చలపతిరావు, వెంకటేష్, సుబ్బరాయుడు, వెంకటసుబ్బయ్య రమణయ్య, పెద్ద సుబ్బరాయుడు, చిన్న సుబ్బరాయుడు, తదితరులు చేరారు.కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ విఎస్ అమీర్ బాబు, అలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి, మన్మోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ముందుగా హెూమియోపతి కాలేజీ దగ్గర్నుంచి విస్తృతంగా పర్యటన చేస్తూ ప్రజలందరికీ నారా చంద్రబాబు నాయుడు పైన పెట్టిన అక్రమ కేసుల మరియు అరెస్ట్ పైన, బాబు సూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ నారా భువనేశ్వరమ్మ చేస్తున్నా నిజం గెలవాలి అనే కార్యక్రమంకు జనాలలో ముఖ్యంగా మహిళలలో రాష్ట్ర వ్యాప్తంగా అపూర్వ స్పందన రావడం జరిగినది. మన ప్రియతమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు గతంలో 72 కేజీల బరువు ఉండగ రాజమండ్రి జైలుకు తరలించిన తర్వాత 66 కేజీల బరువు చేరారు. దాదాపు 6 కేజీల బరువు తగ్గినట్టు సమాచారం కానీ ఈ వైసీపీ ప్రభుత్వం చంద్రబాబునాయుడు ఆరోగ్యం పైన ద్వంద వైఖరి ప్రవర్తిస్తుంది అని 2019లో వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్ చంద్రబాబు ప్రాణాలపై అవహేళనగ మాట్లాడుతున్నాడు అని చెప్పి ఈ మధ్యకాలంలో చంద్రబాబు నాయుడు గరిపై జరిగిన కుట్రలు కుతంత్రాలు దాడులు అన్నిటిని చూస్తుంటే ఆయనను వైసిపి ప్రభుత్వం రాజమండ్రి జైల్లో హత మార్చే విధంగా కుట్రలు పొందుతున్నారని, అని చెప్పి నారా చంద్రబాబు నాయుడు కి జైల్లో ఏమైనా జరుగుతే పూర్తి బాధ్యత ఈ వైసిపి ప్రభుత్వందే అని హెచ్చరించారు. ఆయనకు ఏమైనా జరుగుతే రాష్ట్రమంతా అతలాకుతలం పై అగ్నిగుండంలా మండుతుందని చెప్పి గట్టిగా హెచ్చరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, కడప నగర ఉపాధ్యక్షులు మరియు ప్రముఖ న్యాయవాది లింగాల శంకర్ రెడ్డి 38వ డివిజన్ ఇంచార్జ్ ఆదిల్, మాజీ సర్పంచ్ వెంకటేష్, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రెహమాన్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, మాజీ వార్డు నెంబర్ జయరాం రెడ్డి, పాలకొండ స్వామి మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, మాజీ ఎంపి టీ సి పిచ్చయ్య, మాజీ ఎంపీటీసీ బాబా ఫక్రుద్దీన్ పల్లె సుధాకర్ రెడ్డి,కొండయపల్లి ఇప్పర్ల నాగేంద్ర నాయుడు, 6 వ డివిజన్ సీనియర్ నాయకులు మామిళ్ళ శివ, కొండాయ పల్లె శేషయ్య నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కో వేలకుంట్ల శ్రీనివాసులు, మహిళా నాయకురాలు బీదోళ్ళస్వర్ణలత, తాటి గిరి నిర్మల, 47 వ డివిజన్ సీనియర్ నాయకులు వీరభద్రయ్య, భవన కార్మిక నాయకుడు వెంకటయ్య, రాయల్ కరిముల్లా, 39వ డివిజన్ ప్రధాన కార్యదర్శి గౌస్ పీర్, పుట్లం పల్లె మాజీ ఎంపీటీసీ కుమారుడు మురళీమోహన్, లోహియా నగర్ డాక్టర్ వర కుమార్ ,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఏలియా, తెలుగు యువత యువ నాయకుడు సురేష్, బచ్చంపల్లె చెన్నారెడ్డి, బచ్చంపల్లె లక్ష్మి రెడ్డి, భవన నిర్మాణ కార్మిక అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి , జన్మభూమి కమిటీ మాజీ నెంబర్ జాకీర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాబా, తెలుగు యువత నాయకుడు మహమ్మద్, మున్న, కడప నగర నాయకులు, డివిజన్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలు, టీడీపీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పాలెరెడ్డి పంక్షన్‌హాలు సమీపంలోని వాల్మీకి కార్యాలయంలో శనివారం అంబకపల్లె బాలుడు ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షిని రామాయణ సృష్టికర్తగా వక్తలు కొనియాడారు. వాల్మీకి జీవిత సంగ్రహ చరిత్రను వారు విశదీకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా విచ్చేసిన వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లతో పాటు పాత్రికేయులను సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం పట్టణ అధ్యక్షుడు రామాంజి, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ బయలుదేరిన అమృత కలశాలు

విశాలాంధ్ర-పులివెందుల: వైఎస్సార్ జిల్లా నుంచి వివిధ స్వచ్చందల సంస్థల ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం అమృత కలశాలతో ఢిల్లీకి బయలుదేరారు. ఆజాదీకా అమృత మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి మట్టిని సేకరించారు. ఇందులో భాగంగా పంచాయతీ నుంచి మండల స్థాయి వరకు అధికారులు సేకరించిన అమృత కలశాలను కడప నెహ్రూ యువకేంద్రం అధ్యక్షుడు మణికంఠ, పులివెందుల స్నేహిత అమృతహస్తం సేవాసమితి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు రాజులకు అందజేశారు. అమృత కలశాలను అందుకున్న వారి బృంద సభ్యులతో కలిసి శుక్రవారం వైఎస్సార్ జిల్లా నుంచి విజయవాడ బయలుదేరారు. విజయవాడ నుంచి బయలుదేరిన ప్రత్యేక రైలును శనివారం ఉదయం విజయవాడ తూర్పు శాసన సభ్యులు వెల్లంపల్లి శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. ఆదివారం మధ్యాహ్ననానికి ఢిల్లీ చేరుకుంటామని రాజు ఈ సందర్భంగా వెల్లడించారు.

మార్నింగ్ విజిట్‌లో కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమీషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ శనివారం మార్నింగ్ విజిట్ లో భాగంగా కోటిరెడ్డి సర్కిల్, సెవెన్ రోడ్ సర్కిల్, ఈట్ స్ట్రీట్ మరియు అక్కయ్య పల్లి ప్రాంతాలను సంబంధిత టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులు మరియు ఇంజనీరింగ్ విభాగా అధికారులతో కలిసి పరిశీలించారు. కోటిరెడ్డి సర్కిల్ నందు జరుగుచున్నటువంటి నిర్మాణ పనులలో భాగంగా యాక్షన్ ప్లాన్ ప్రకారం లైటింగ్ మరియు హెడ్ లైట్స్ లను అమర్చుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. అక్కడ నిర్మాణంలో భాగంగా కావాల్సిన సామాగ్రి మరియు మెటీరియల్స్ లను ముందుగా సమకూర్చుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సెవెన్ రోడ్స్ సర్కిల్ నందు జరుగుచున్న నిర్మాణ పనులను పరిశీలిస్తూ నిర్మాణానికి కావాల్సిన మెటీరియల్స్ ముందుగా ఆర్డర్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని నాణ్యత లోపాలు లేకుండా పనులను పూర్తి చేసేరా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. హైమాస్ లైట్స్ మరియు వీధి దీపాలను అమర్చి ఎలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు వాటికి కేటాయించిన గడువు లోగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులు మరియు ఆర్ అండ్ బి శాఖ అధికారులకు ఆదేశించారు. అక్కయ్య పల్లి పార్క్ నిర్మాణ పనుల్లో భాగంగా పురోగతి ఉండేలా చూసుకోవాలని పనులను త్వరగా పూర్తిచేసి నాణ్యత లోపాలు లేకుండా చూసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు.

ఘనంగా జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : మండలంలోని దమ్మనపల్లి గ్రామ సచివాలయ పరిధిలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారి పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ మరియు మండల స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రం ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్‌గా ఉండాలని సామాన్యులకు కూడా వైద్యం అందుబాటులో ఉండాలని సురక్ష కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది క్యాంపు దగ్గరనే వారికి ఉన్నటువంటి జబ్బులను గుర్తించి ఉచిత వైద్యం మందులు మరియు ఆపరేషన్ అయ్యే వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో అన్ని రంగాల్లోనూ అభివృద్ధి లో దూసుకుపోతుందని అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేదు విధంగా ఒక ఆంధ్రప్రదేశ్ లోనే అమలవుతున్నాయన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అన్ని సౌకర్యాలు కలుగుతున్నాయని కావున జగనన్న మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని రావాలని 2024లో తిరుగులేని మెజారిటీ సాధిస్తారని అన్నారు.

నందలూరులో రోడ్డు ప్రమాదం :వ్యక్తి మృతి

విశాలాంధ్ర-నందలూరు :: కడప - చెన్నై జాతీయ రహదారిపై గుర్తు తెలియని టాటా మ్యాజిక్ వాహనం ఓ వ్యక్తిని ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మరణించిన సంఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. రోడ్డు దాటుతున్న లియాఖత్ (57) అనే వ్యక్తిని కడప నుండి అతి వేగంతో వస్తున్న ఓ టాటా మ్యాజిక్ వాహనం గుద్దడంతో తల ఛిద్రమై అక్కడికక్కడే మరణించడం జరిగింది. ప్రమాదం జరిగినా సదరు వాహనం ఆగకుండా వెళ్ళిపోవడంతో విషయం తెలుసుకున్న పోలీసులు ఎట్టకేలకు ఆకేపాటు వద్ద పట్టుకోవడం జరిగింది. వివరాలు సేకరించి కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అబ్దుల్ జహీర్ తెలిపారు.

మహిళల అభ్యున్నతికి సేవలు అభినందనీయం

రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మహిళల అభ్యున్నతికి వికసిత ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయం అని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు పేర్కొన్నారు. ఈ ఫౌండేషన్ ఏర్పాటుచేసి 5సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో రాజ్యసభ సభ్యులు బీదమస్తాన్ రావు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు అనాధాశ్రయాలలో వారు చేస్తున్న సేవలు అభినందనీయం అని, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈ ఫౌండేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. టైలరింగ్, ఎంబ్రాయిడింగ్ లాంటి శిక్షణలు ఇచ్చి మహిళలను ఆర్థికంగా ఆదుకుంటున్నారని తెలిపారు. రానున్న కాలంలో ఈ ఫౌండేషన్ మరింత సేవలు అందించి, మహిళలకు చేదోడు వాదోడుగా నిలబడాలని అన్నారు. తాము నిర్వహిస్తున్న బిఎంఆర్ ఫౌండేషన్ తరపున సహాయసహకారాలు అందిస్తానని ఆయన హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీటీడీ మాజీ బోర్డు సభ్యులు చిప్పగిరి ప్రసాద్, వికసిత ఫౌండేషన్ సభ్యులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నేడు శిల్పారామంలో సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు పరిపాలనాధికారి సుధాకర్ తెలిపారు. వారాంతపు కార్యక్రమంలో భాగంగా సత్యసాయి జిల్లా ధర్మవరం మానస నృత్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఉంటాయన్నారు. సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8 గంటల వరకు చిన్నారుల నాట్య ప్రదర్శనలు ఉంటాయని వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ విజయానికి ఢోకా లేదు

విశాలాంధ్ర-వేంపల్లె: వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అటు దేశంలోనూ ఇటు రాష్ట్రంలోనూ విజయానికి డోకాలేదని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తిరుపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దఫి జరిగే ఎన్నికల్లో ప్రత్యర్థులకు దీటైన సమాధానం చెబుతామన్నారు. పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు, అలాగే మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్, డిసిసి అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈసారి ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

వధూవరులను ఆశీర్వదించిన యువ నాయకులు

విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని కొండూరు గ్రామంలో ఉన్న బుర్రి రాజాయాదవ్ కుమార్తె మల్లిపెల్లి కార్యక్రమానికి యువ నాయకుడు రితీష్‌కుమార్ హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. వధూవరులు నిండునూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పి.మల్లికార్జునరెడ్డి, మండల నాయకుడు బోవిళ్ల నందగోపాల్‌రెడ్డి, మండల మాజీ పార్టీ అధ్యక్షుడు అమరనాథరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు బోవిళ్ల జయకృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, బోవిళ్ల నరసారెడ్డి, కాకి రుషికేశవ, రామనరసింహులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు అన్నదానం

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలోని నిరాశ్రయులకు ఆరోగ్య భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బిజివేముల శివరామిరెడ్డి, నారాయణమ్మ జ్ఞాపకార్థకం సందర్భంగా వారి కుమారులు బిజివేముల మహేశ్వర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డిల సహకారంతో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య భారత్ ఫౌండేషన్ అధ్యక్షులు రహీమ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవాగుణం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య భారత్ ఫౌండేషన్ సభ్యులు రామసుబ్బారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నరసింహారెడ్డి, దినేష్, నాగయ్య ఆనంద నిలయం నిర్వాహకులు పి. రవి కుమార్ పాల్గొన్నారు.

చిన్న సంఘటనైనా సరే సమాచారమివ్వండి: సీఐ

విశాలాంధ్ర-పులివెందుల: ఏదైనా చిన్న సంఘటన నైనా సరే వెంటనే సమాచారం ఇవ్వాలని అర్బన్ సీఐ రాజు పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో శనివారం జిల్లా యస్.పి సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు వీక్లీ రివ్యూ మీటింగ్ లో మహిళాసంరక్షణ కార్యదర్శులకు సూచనలు సలహాలు ఇచ్చారు. రాజు మాట్లాడుతూ మహిళా సంరక్షణ కార్యదర్శులు వారి పరిధిలో ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే సమాచారం ఇవ్వాలని, చిన్న విషయమే కదా అని తేలికగా తీసుకోవద్దని సూచించారు. సమాచారము వెంటనే తెలుపడంవల్ల నేరము జరగకుండా అరికట్టవచ్చని, ఒకవేళ అప్పటికే నేరము జరిగివుంటే నేరము యొక్క తీవ్రతను తగ్గించడంతో పాటుగా, దాని ఫలితంగా మరో నేరం పునరావృతం కాకుండా చూడవచ్చని తెలిపారు. ఈమధ్యన జిల్లాలో సమాచార లోపము వల్ల జరిగిన సంఘటనలను వారికి గుర్తుచేశారు. కావున ప్రతి మహిళా పోలీసు వారి పరిధిలో ఏ చిన్న సంఘటన జరిగినా తమ దృష్టికి తీసుకువస్తే నేరము జరగకుండానే అరికట్టవచ్చని సూచించారు.

వాల్మీకిపురంలో బారికేడ్లు ఏర్పాటు

విశాలాంధ్ర-పీలేరు:-రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా పట్టణంలో బారి కే డ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వాల్మీకిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సురేష్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో నలువైపులా దాతల సహకారంతో 14 బారికే డ్లు ఏర్పాటు చేశామని తెలిపారు .మితిమీరిన వేగం ప్రమాదకరమని, రోడ్డు భద్రత నియమాలు వాహనదారులు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు నియమావళిని పాటిస్తూ ప్రయాణించాల్సి ఉంటుందని, హెల్మెట్ తప్పనిసరి చేస్తామని నియమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు నాగేశ్వరరావు ,కృష్ణమూర్తి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేసేందుకు యత్నంతో ఘర్షణ

విశాలాంధ్ర -సుండుపల్లె : బహుదా నది పరివాహ ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా చేసే క్రమంలో రాయవరం, గుట్టకిందరాచపల్లెకు చెందిన ఇరు వర్గాల ఇసుకాసురులు శుక్రవారం రాత్రి రాయవరం ప్రాంత వాసులు జీకే రాచపల్లికు ఇసుకను ఎలా తోలుతారని గొడవలకు తెగబడడంతో ఏడు మందిపై కేసు నమోదు చేసినట్లు సమాచారం మండల వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా ఏ స్థాయిలో జరుగుతోందని చెప్పడానికి ఇదో ఉదాహరణ అని చెప్పొచ్చు ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేలుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సుండుపల్లె ఎస్సై రామకృష్ణారెడ్డి ఏడు మంది పై కేసు నమోదు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం

విశాలాంధ్ర-రామాపురం : జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం లాంటిదని వైస్ ఎంపీపీ నాగరాణి బాబు అన్నారు శనివారం కల్పనాయిని చెరువు పంచాయతీలో సచివాలయం వద్ద ఆరోగ్య సురక్షిత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు ఆరోగ్యాన్ని పరిరక్షణ ఇచ్చేందుకు ఎనలేని కృషి చేస్తున్నారని అందులో భాగంగానే నాణ్యమైన మందులతో గ్రామంలోని ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు ప్రతి లబ్ధిదారునికి మేలు చేసే విధంగా ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అయినప్పుడు నుంచి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికేదక్కుతుందని అన్నారు. వివేకాకుండా పేదలకు అవసరమైన ప్రతి పథకాన్ని లబ్ధిదారులు కుఅందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హైదరవల్లి సర్పంచ్ వెంకటరామిరెడ్డి మాజీ సర్పంచ్ కృష్ణయ్య సుబ్బారెడ్డి చెన్నారెడ్డి నారాయణరెడ్డి రాఘవ గ్రామస్తులు వైద్యులు హాజరయ్యారు.

విశాలాంధ్ర
వైయస్ఆర్ కడప జిల్లా

కరువు బారి నుండి రైతాంగాన్ని ఆదుకోవాలి
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంవి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-వల్లూరు : వల్లూరు మండలంలోని ఎగువపల్లి, దిగువపల్లి, కొత్తపల్లి గ్రామాల పంట పొలాలను పరిశీలించడం జరిగింది. వినుము పంట పూర్తిగా ఎండు దశలో ఉండి రైతాంగానికి తీవ్ర నష్టం కలుగజేస్తున్నది, రైతులు పంట దిగుబడి వచ్చే సూచన కనిపించడం లేదని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి రైతాంగానికి సహాయ చర్యలు చేపట్టాలని కోరారు. మరోపక్క బుడ్డ శనగకు పొలాలను సిద్ధం చేసి విత్తడం జరిగిందన్నారు. ఇప్పటికి వర్షం లేకపోవడం వల్ల పొలాల్లో చేసిన సేద్యపు ఖర్చుల రసాయన ఎరువులు వృధా అయ్యాయని రైతులకు మరింత భారాన్ని మరిన్ని అప్పులను తెచ్చి మీదకి తెచ్చాయని వాపోతున్నారన్నారు. ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకునే దిశగా చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తున్నది. ఈ సందర్భంగా పొలాల పరిశీలనలో రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు రామ్మోహన్ రెడ్డి రైతులు శనివారపు శ్రీరామ్ రెడ్డి కంభం రామచంద్రారెడ్డి కంచర్ల శివారెడ్డి కంచర్ల మహేశ్వర్ రెడ్డి రమణారెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

రీజనల్ డైరెక్టర్‌ను కలిసిన ఏపిఎన్జీవో నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడపలో వైద్య ఆరోగ్య శాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ జి రత్నకుమారి, బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కడప ఆర్‌డి కార్యాలయంలో కలిసిన కడప జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి డి. రవికుమార్ కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రస్తుతం ఉద్యోగుల అర్హత ఉన్న క్యాడర్ వారిని పదోన్నతి కలిపించాలని కోరారు. రీజియన్ డైరెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ అధ్యక్షులు తిమ్మారెడ్డి, కోశాధికారి నిత్య పూజయ్య, ఉపాధ్యక్షులు బాలసుబ్బయ్య, బ్రహ్మానందరెడ్డి, సొసైటీ డైరెక్టర్ జి వెంకట రెడ్డి, సిటీ అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి సైకిళ్వరరెడ్డి, జిల్లా నాయకులు, సిటీ ఎన్జీవో నాయకులు పాల్గొన్నారు.

అధ్వానంగా మరుగుదొడ్ల నిర్వహణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక నూతన కార్యాలయ భవనంలోని మరుగుదొడ్ల నిర్వహణ అధ్వాన్నంగా మారడంతో అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది సతమతమవుతున్నారు. ముఖ్యంగా మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పట్టణంలో పారిశుద్ధ్య పనుల ద్వారా సుందరీకరణకు కృషి చేస్తున్నామని చెప్పుకొనే శానిటరీ విభాగం సొంత కార్యాలయంలోనే మరుగుదొడ్ల నిర్వహణను గాలికి వదిలేయడం ఏ మేరకు సబబని పలువురు ప్రశ్నిస్తున్నారు. మూత్రశాలల నిర్వహణ ఘోరంగా ఉండడంతో ముక్కు పుటాలదిరే దుర్వాసన వెదజల్లుతోంది. మరుగుదొడ్ల విషయంలో పనులు పూర్తికాకపోవడంతో బయటకు వెళ్లాల్సి వస్తోందని పలువురు సిబ్బంది అంటున్నారు. మరుగుదొడ్ల నిర్వాహణలో భాగంగా కనీసం గుంత ఆనవాళ్లూ మిగలడంతో ఈ దుస్థితి నెలకొంది. కార్యాలయానికి వివిధ పనులపై నిత్యం పదుల సంఖ్యలో ప్రజలు వస్తుంటారు. వీరికి అవసరమైన కనీస వసతులు కూడా కరువయ్యాయని చెప్పవచ్చు. సంబంధిత అధికారులు ఈ విషయంపై స్పందించాల్సి ఉంది.

ప్రయాణ రంగంలో మరిన్ని మెరుగైన సేవలు: డీఎం

విశాలాంధ్ర-పులివెందుల: ప్రయాణ రంగంలో మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ప్రజా రవాణా సంస్థ ఇంచార్జ్ డిపో మేనేజర్ గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల డిపో ఆవరణలో లాజిస్టిక్ పక్షోత్సవాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపోలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ప్రభుత్వ రవాణా ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ లాజిస్టిక్ సేవలో భాగంగా డోర్ డెలివరీ పై ప్రజలకు మరింత స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా ప్రయాణికులను చేరవేసే సమయంలో వారి స్థానాల గురించి విగ్గరగా అరుస్తూ ప్రయాణికులకు చెబుతూ సహకరించాలన్నారు. ప్రయాణ కుదుపు వద్ద బస్సులను కాసేపు నిలుపుకొని ప్రయాణికులను ఎక్కించుకోవాలన్నారు. ప్రయాణికులు ఫుట్ బోర్డింగ్ చేయకుండా చూడాలన్నారు. అలాగే ప్రతి ఉద్యోగి 3 లేదా నలుగురితో డోర్ డెలివరీ చేయించాలన్నారు. లాజిస్టిక్ పక్షోత్సవాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీనియర్ ట్రాఫిక్ మేనేజర్ కులాయప్ప, టిబిఎం జివిఎన్ చారి, డి ఆర్ ఎం రెడ్డి, డ్రైవర్, కండక్టర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర అవతరణ వేడుకలపై తులసిరెడ్డి విమర్శలు

విశాలాంధ్ర-వేంపల్లె: నవంబరు ఒకటో తేదీన నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలపై పీసీసీ మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి విమర్శలు చేశారు. వేంపల్లెలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నవంబర్ ఒకటో తేదీన ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించడం సమంజసం కాదన్నారు. అక్టోబర్ 1 న జరపడం సమంజసమని తెలిపారు. అమరజీవి పొట్టిశ్రీరాములు ఆత్మ బలి దానం కారణంగా 1-10-1953 న ఆంధ్ర రాష్ట్రం అవతరించిందన్నారు. 1-11-1956న ఆంధ్ర రాష్ట్రం,తెలంగాణా కలిసి ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిందన్నారు. 2-6-2014న సీమాంధ్రుల అభీష్టానికి వ్యతిరేకంగా తెలంగాణా విడిపోయి నవ్యాంధ్ర ప్రదేశ్,తెలంగాణా ఏర్పడ్డాయని తెలిపారు. ఒక మాటలో చెప్పాలంటే మన రాష్ట్రానికి సంబంధించి అక్టోబర్ 1 పుట్టిన రోజు,నవంబర్ 1 పెళ్లి రోజు,జూన్ 2 విడాకుల రోజు అని అన్నారు. పుట్టిన రోజు పండుగను పుట్టిన రోజే జరుపుకోవాలని, అలా కాకుండా పెళ్లి రోజున, అదీ విడాకుల తర్వాత మనువాడి పెళ్లి రోజును పుట్టిన రోజు పండుగగా జరుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించుకుని నవంబర్ 1 న కాకుండా అక్టోబర్ 1 న రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరపాలని తులసిరెడ్డి వెల్లడించారు. అప్పుడే అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మకు శాంతి లభిస్తుందని తెలిపారు.

అందరిచూపు..టీడీపీ వైపు..?
రాష్ట్రం యావత్తు టీడీపీ రావాలని కోరుకుంటున్నారు
బద్వేల్ టీడీపీ ఇన్‌ఛార్జి రితేష్‌కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర-అట్లూరు : అందరిచూపు తెలుగుదేశం పార్టీ వైపు ఉందని రాష్ట్రం యావత్తు టీడీపీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని బద్వేల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు, యువనాయకుడు రితీష్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం అట్లూరు మండలంలోని కామసముద్రం గ్రామ పంచాయతీలోని వరదరాజుల్లె గ్రామానికి చెందిన రొండా చంద్రశేఖర్‌రెడ్డి, చిన్నకామసముద్రం గ్రామానికి చెందిన రాజుపోలు నరసింహారెడ్డిల ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. అనంతరం యువ నాయకుడు రితీష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని, టీడీపీ మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాల గురించి వివరించారు. అందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే మాజీ సీఎం చంద్రబాబు అధికారంలోకి రావాలన్నారు. ప్రజల ఆశీస్సులు, దీవెనలతో ఖచ్చితంగా టీడీపీ అధికారం చేపట్టబోతుందన్నారు. వైసీపీ అహంకారానికి కాలం చెల్లే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పి.మల్లికార్జునరెడ్డి, మండల నాయకుడు బోవిళ్ల నందగోపాల్‌రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోవిళ్ల అమరనాథరెడ్డి, రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులు రెడ్డి, అరవ వెంకటసుబ్బారెడ్డి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు కాకి రమేశ్, తెలుగు యువత అధ్యక్షులు బోవిళ్ల జయకృష్ణారెడ్డి, పాటూరు రాధాకృష్ణారెడ్డి, చిలికిక్రిష్ణారెడ్డి, బోవిళ్ల సుధాకర్‌రెడ్డి, బోవిళ్ల నరసింహారెడ్డి, నరసారెడ్డి, మస్తాన్, మద్దిక పుల్లారెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మహేశ్వరరెడ్డి, బొగ్గుల సుబ్బారెడ్డి, సహీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి జంప్ రోప్ క్రీడల్లో మెరుపు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మాజీ విలేకరి ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు చంద్ర ఓబుల్ రెడ్డి కుమారుడు ఈనెల 12 జంప్ రోప్ పోటీలలో జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో థాయిలాండ్ దేశంలోని (బ్యాంకాంగ్) జంప్ రూప్ పోటీలకు ఎంపిక కావడం విశేషం. ఒక సాధారణ గ్రామస్థాయి క్రీడాకారుడు జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కరువు మండలాలను ప్రకటించి వలసలను నివారించండి
ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం



విశాలాంధ్ర – మైదుకూరు : రాష్ట్రంలో ఈ సంవత్సరం తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. ముఖ్యంగా రాయలసీమతో పాటు ప్రకాశం ఉత్తరాంధ్ర జిల్లాల్లో కరువు ఛాయలు దారుణంగా ఉన్నాయి. ఇప్పటికే పలు జిల్లాల నుండి ఇతర రాష్ట్రాలకు గ్రామాల ప్రజలు వలసలు వెళ్తూ ఉన్నాయి. గ్రామాల్లోని అన్ని గడపలు మూసివేయబడ్డాయి. నివారణ చర్యలు చేపట్టవలసిన రాష్ట్ర ప్రభుత్వం అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా కరువు మండలాలను ప్రకటించి ఈ కింది డిమాండ్లను పరిష్కరించాలని శనివారం మైదుకూరు ఆర్డిఓ మరియు రూరల్ కేంద్రాల్లోని సచివాలయాలలో వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పి.శ్రీరాములు,సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి ఏ.వి. శివరామ్, బికెఎం యు జిల్లా నాయకులు,ఎస్. పావలి, బి.వి. శ్రీనివాసులు ,వివిఙ్ష్వ ఎఫ్ ఏరియా నాయకులు బి.పిరయ్య, బి.వి. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలోనే సాధికారత :అంజాద్‌బాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల, మత ప్రాంత, రాజకీయ పక్షపాతం లేకుండా ప్రతి పేదవాడి ఇంటి ముంగిటలకు సంక్షేమాన్ని తీసుకెళ్లారని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాష పేర్కొన్నారు. సామాజిక సాధికార యాత్రలో స్థానిక వైఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతో సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కులాల మధ్య చిచ్చుపెట్టారని, కేవలం ఒక సామాజిక వర్గం, జన్మభూమి కమిటీలు నిర్దేశించిన వారికే పాల అందించారని విమర్శించారు. అణగారిన వర్గాలు, బడుగు బలహీనవర్గాలు, పేదలకు పరిపాలనను చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ సారధ్యంలో సామాజిక న్యాయాన్ని పాటిస్తూ మంత్రి వర్గంలో 11మంది బీసీలకు ప్రాధాన్యత కల్పించారన్నారు. 5మంది ఉప ముఖ్యమంత్రులుండగా నలుగురికి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించారన్నారు. మైనార్టీ వర్గానికి చెందిన తనకు 2సార్లు ఎమ్మెల్యే సీటు ఇచ్చారని, మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా స్థానాన్ని కల్పించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. చంద్రబాబు హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకున్నారే తప్ప వారికి ఎలాంటి ప్రాధాన్యత కల్పించలేదన్నారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ సామాజిక న్యాయం ముఖ్యమంత్రి జగన్ ద్వారానే సాధ్యం అయిందన్నారు. అన్ని వర్గాలకు సమానహక్కులు, ప్రాధాన్యత కల్పించిన ఘనత దక్కిందన్నారు. మాజీ ఎంపీ బుట్టా రేణుక మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పేదరికంలో ఉండే సామాజిక వర్గానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ ఆయా వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ యానాదయ్య, రాణా నరసింహ, మురళి, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవండి
జిల్లా సమగ్రశిక్ష పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని రేకులకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా సమగ్రశిక్ష పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి సందర్శించి అక్కడ ఉండే విద్యార్థులతో సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సమాజంలో విద్యకు మించిన ధనము మరొకటి లేదని, అదేవిధంగా సమాజం మరింత పురోగతి చెందాలన్న కుటుంబాలలో పేదరికం పోవాలన్నా కుటుంబాలలో నక్షత్ర ఉండాలన్న చదువు ఒకటే మార్గం అన్నారు. చదువును మించిన ఆస్తి మరొకటి లేదని, విద్యార్థులు పోటీపడి చదవాలని అన్నారు. సమాజంలో జరిగే సంఘటనల గురించి అవగాహన ఉండాలన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి భవిష్యత్లో రాణించాలంటే చదువుపైన మనస్సు పెట్టి, దృష్టి నిమగ్నమై మన మనస్సు పరధ్యానం కాకుండా చేయవలసిన పనులపైన దృష్టి పెట్టి విజయం సాధించాలన్నారు. కోపాలను అదుపులో పెట్టుకొని సున్నితమైన మనస్తత్వాన్ని విడనాడాలని తెలిపారు. ప్రతి విద్యార్థి అనుకున్న లక్ష్యం నెరవాలంటే ఆత్మవిశ్వాసం తోటి ధైర్యసాహసాల తోటి ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, ఉపాధ్యాయులు శేఖర్, శ్రీనివాసులు, ఉమామహేశ్వరరావు, ఓబులేసు, తల్లిదండ్రుల కమిటీ చైర్మెన్ గుర్రప్ప, చక్రపాణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారత్‌కు పతకాలు సాధించిన కడప విద్యార్థులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: అథ్లెటిక్స్, గేమ్స్‌లో భారత్ తరఫున ఆడి పతకాలను సాధించారు కడప విద్యార్థులు. అథ్లెటిక్ విభాగంలో అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసిన 30 మందిలో 11 మంది కడప ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఉన్నారు. అక్టోబరు 10 నుంచి నాలుగు రోజుల పాటు నేపాల్ దేశంలో జరిగిన పోటీలలో రెండు స్వర్ణాలు, రెండు వెండి, ఐదు రజిత పతకాలను సాధించారు. నీలి అయోర్ల భాగస్వామ యూత్ గేమ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అంతర్జాతీయ స్థాయి పోటీలకు అథ్లెటిక్ విభాగాల్లోనూ, గేమ్స్ పోటీలలో అండర్ 12, అండర్ 14, అండర్ 17 విభాగాల్లో ఎంపిక చేశారు. అథ్లెటిక్స్ లో 100, 200 పరుగు, పొట్టుపుట్ విభాగాల్లో మొత్తం 30 మందిని ఇంటర్నేషనల్ స్థాయిలో జరిగిన పోటీలకు ఎంపిక చేసి పంపారు. అందులో 11 మంది క్రీడా కారులు కడప ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూలు విద్యార్థులున్నారు. దేశం తరఫున వివిధ దేశాల క్రీడాకారులతో పోటీ పడి ప్రతిభ కనబరిచారు. వంద మీటర్ల పరుగుపందెంలో అండర్ 14 విభాగంలో సి.సరసింహ నిధిన్ గోల్డ్ మెడల్ సాధించి భారతదేశ మేటి క్రీడాకారుడిగా నిలిచారు. అలాగే 200 మీటర్ల పరుగు పందెంలో మణికంఠ సిల్వర్, ఎస్. గణేష్ బ్రాంజ్, 100 మీటర్ల పరుగు పందెంలో కుషి వర్షిత్ బ్రాంజ్ పతకాలు సాధించారు. పొట్టుపుట్ పోటీల్లో అండర్ 14 విభాగంలో డి. చరణ్ బ్రాంజ్ మెడల్ సాధించారు. గేమ్స్ లో పుట్ బాల్ పోటీల్లో అండర్ 17 విభాగంలో అఖిల్, నరసింహులు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. యూత్ గేమ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ అమర్ సింగ్ నేతృత్వంలో అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికై, 11 మందిలో 8 మంది అంతర్జాతీయ స్థాయి మెడల్స్ సాధించడంపై ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం, సిబ్బంది డైరెక్టర్ ఎం. వివేకానంద రెడ్డి గారు విద్యార్థులను అభినందించి, సత్కరించారు. భవిష్యత్లో జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలకు అవసరమైన శిక్షణతో ముందుకెళతామని పతకాలు సాధించిన విద్యార్థులు తెలుపుతున్నారు.

గోతులను పూడ్చండి మహాప్రభో..!

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక మెయిన్‌బజారు ఎస్‌బిఐ బ్యాంకు వద్ద ప్రధాన రహదారిపై ఏర్పడిన గోతులను రోడ్డు, భవనాల శాఖ అధికారులు వెంటనే పూడ్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ గోతుల కారణంగా తరచూ పలువురు రోడ్డు ప్రమాదాలకు గురై గాయాలపాలవుతున్నారు. గోతులు అధికంగా ఉండడంతో వాహనదారులు వాటిని తప్పించే క్రమంలో ఎదురుగా వస్తున్న వాహనాలను ఢీకొట్టడం జరుగుతోంది. శనివారం ఉదయం అలా ఇరువురికి గాయాలై ఆసుపత్రిపాలైన ఘటన చోటుచేసుకుంది. వర్షాల కారణంగా రోడ్డు పూర్తిగా దెబ్బతిని ఉన్న నేపథ్యంలో ప్రధానమైన గోతులను తాత్కాలిక ప్రాతిపదికన పూడ్చాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ఈ రహదారిలో ఉన్నత స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రొద్దుటూరు వైపు వెళుతుంటారు. అయినప్పటికీ గోతులను పూడ్చే దిశగా చర్యలు లేకపోవడం పట్ల ఈ ప్రాంతవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత మూడు మాసాల క్రితం ఇక్కడ ప్యాచ్‌వర్కులు చేశారని వార్డు కౌన్సిలర్ మహ్మద్‌అలీ తెలిపారు. అయితే స్వల్పకాల వ్యవధిలో తిరిగి గుంతలు ఏర్పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆర్‌అండ్‌బి అధికారులు రోడ్డును బాగుచేయాలని అలీ వినతి చేశారు.

నవ సమాజ శిల్పి కుటుంబరావు
ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తన సాహిత్యం ద్వారా నవ సమాజాన్ని నిర్మించిన మహనీయుడు కొడవటిగంటి కుటుంబరావు అని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో శనివారం కొడవటిగంటి కుటుంబరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ సాహిత్యం తన విమర్శనాత్మక ధోరణి ద్వారా సమాజాన్ని మేలుకొలుపుతుందని, సరికొత్త సాహిత్య సంస్కరణల ద్వారా సమాజ నిర్మాణానికి దోహదం పడుతుందని కుటుంబరావు చాటి చెప్పారన్నారు. ఆయన రచనలు యువతకు ఆదర్శవంతమైనవని, ఆ మహనీయుని ఆదర్శాలను పునికిపుచ్చుకొని నడవాలని, ప్రతి రచయిత సాహిత్య లోకంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రచయితల సంఘం జిల్లా కార్యదర్శి జింకా సుబ్రమణ్యం, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు కోటా ఓబుల్‌రెడ్డి, సుబ్రమణ్యం యాదవ్, కత్తి శ్రీనివాసులు, కెరోజి, గాజుల సీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-సిద్దవటం : స్థానిక గ్రంథాలయంలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా లక్ష్మి మాట్లాడుతూ వాల్మీకి మొదట పేరు రత్నాకరుడు అనే వేటగాడు గా జీవనం సాగిస్తూ నారద మహర్షి బోధన వలన మానసిక పరివర్తన చెంది మహర్షిగా మారి రామాయణం గ్రంధాన్ని సంస్కృతంలో వ్రాసినారు అని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయుడు డాక్టర్ హరి కొండయ్య మాట్లాడుతూ నేటి మానవులు కూడా ఏదైనా తప్పు మార్గంలో నడుస్తుంటే దానికి తాము తప్పు పరిశీలన చేసుకొని,పరివర్తన చెంది ఉత్తమ పౌరులుగా ఎదిగి సమాజానికి మేలు చేసే కార్యక్రమాలు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం ఆగిన గుండె

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని నాయి బ్రాహ్మణ వీధికి చెందిన దేవ పూజ గురుబ్రహ్మం వయస్సు 36 లారీ డ్రైవర్‌గా పని చేస్తూ ఉండేవాడు. ఇతను చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేసినప్పటి నుండి బెయిల్ ఎప్పుడు వస్తుందా అని మనస్తాపం చెందుతూ టీవీ చూస్తూ హఠాత్తుగా మరణించాడు. ఇతను టిడిపి కార్యకర్తగా పార్టీలో చురుగ్గా పనిచేస్తూ ఉండేవాడు. చంద్రబాబు అంటే ఇతనికి వీరాభిమానం. ఇతనికి భార్య, కుమార్తె, 14 సంవత్సరాల కుమారుడు ఉన్నారు.

డీఎంఎఫ్ నిధులతో వసతిగృహాల మరమ్మత్తు పనులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలోని ప్రభుత్వ వసతిగృహాలకు మరమ్మత్తు పనుల కొరకు డీఎంఎఫ్ నిధులతో సుమారు రూ. 60లక్షలతో మరమ్మత్తు పనులను ప్రారంభించినట్లు శనివారం ఇంజనీరింగ్ అధికారులు పరిశీలన చేపట్టారు. బాలికల వసతిగృహం-1, 2, ఇంటిగ్రేటెడ్ హాస్టల్, బాలుర వసతిగృహానికి నిధులు కేటాయించడం జరిగిందని, ఏకంగా పనులను ప్రారంభించడానికి పరిశీలన చేయడం జరిగిందని మండల ఇంజనీరింగ్ అధికారి ప్రతాప్‌రావు తెలిపారు. అందులో భాగంగానే వసతిగృహాల పనులను పరిశీలన చేసి ఎస్టిమేషన్లు చేస్తుడడం జరుగుతుందని, త్వరలో ఈ వసతిగృహాలకు పనులకు శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అసిస్టెంట్ ఇంజనీర్ స్వాతి, నారాయణ, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు 50 రోజులు

విశాలాంధ్ర -వేంపల్లె: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టుకు నేటికి 50 రోజులు అవుతున్న నేటికీ న్యాయం అందని దుస్థితి ఏర్పడుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్ జిల్లా రైతు అధ్యక్షుడు అన్నారెడ్డి బాలస్వామి రెడ్డిలు వెల్లడించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుపైన అక్రమ కేసు పెట్టి అరెస్టు చేసి నేటికీ 50 రోజులు గడుస్తున్నా ఇప్పటికి చంద్రబాబుకు బెయిలు రాకుండా కుట్రలు చేస్తున్నారంటే ఈ దుర్మార్గపు ప్రభుత్వం వ్యవస్థలను కూడా మేనేజ్ చేస్తున్నట్లే అన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు చంద్రమోహినాయుడు, పివి రమణ గోటూరు నాగభూషణం,షేక్ ఇలియాస్ ,రామ సుబ్బారెడ్డి ,ఎద్దుల నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పంట నమోదు ప్రక్రియ పూర్తి

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలంలో 2023 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంట నమోదు ప్రక్రియ పూర్తయినట్లు వ్యవసాయాధికారి రమేష్ తెలిపారు. లింగాల మండలం లోని రైతు భరోసా కేంద్రాలలో జరుగుతున్న సామాజిక తనిఖీ, గ్రామ సభలను శనివారం ఆయన పరిశీలించారు. లింగాల , ఇప్పట్ల, దొండ్లవాగు రైతుభరోసా కేంద్రాలలో ఆయా గ్రామాల సర్పంచులు, లింగాల సింగిల్ విండో ప్రెసిడెంట్, మండల వ్యవసాయాధికారి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మండలం లోని ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో ఈ పంట నమోదు 2023 ఖరీఫ్ కు సంబంధించి పూర్తయిందని, సామాజిక తనిఖీ కోసం ఈ పంట అర్హుల జాబితాను అన్ని రైతు భరోసా కేంద్రం వద్ద ప్రదర్శించామన్నారు. ఖరీఫ్ 2023కు పంట నమోదు గ్రామ వ్యవసాయ సహాయకులు ,గ్రామ రెవెన్యూ అధికారులు ధృవీకరణ పంచతంత్ర పూర్తయింది.అలాగే రైతుల ఈకేవైసీ నమోదు 98.09శాతం పూర్తి అయ్యిందన్నారు. అన్ని రకాల పంటలు సాగు విస్తీర్ణం 23785.27ఎకరాలు పంట నమోదు చేయడం జరిగిందని వెల్లడించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాణి, హరికిర్ష, మౌనిక,గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కమలాపురం : నగరంలోని అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకొని. విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఇందులో విజేతలకు ఆ కళాశాల ప్రిన్సిపాల్ తులశమ్మ ఆధ్వర్యంలో, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంతకుముందే మహా కావ్య ఇతిహాసమైన రామాయణం అందించిన వాల్మీకి మహర్షి విశిష్ట తను విద్యార్థులకు తెలియపరిచారు. అనంతరం వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య బిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర- సిద్దవటం : మండలంలోని భాకరాపేట గ్రామ సమీపంలో ఉన్న ఏపీఎస్పీ 11వ బెటాలియన్ పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు అసిస్టెంట్ కమాండెంట్ కె. ప్రభుకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెటాలియన్ లోని కల్యాణ మండపంలో కడప హెరాల్డిక్ వారి సహకారంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినామన్నారు. బెటాలియన్లోని ఆఫీసర్స్, బెటాలియన్ పోలీసులు, వారి కుటుంబ సభ్యులు, చుట్టు పక్కల ఉన్న గ్రామాల ప్రజలు, చిన్న పిల్లలు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. కడప రిమ్స్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరంలో 39 మంది పోలీసు సిబ్బంది రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు వి. కేశవరెడ్డి, వి. జయప్రసాద్, వెంకట రెడ్డి, ఆర్ఐస్‌లు, ఎఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, యూనిట్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పౌర్ణమి కళ్యాణం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : దక్షిణ భారతదేశంలోనే అత్యంత అద్భుత కట్టడాల్లో ఒకటైన ఒంటిమిట్ట కోదండరామాలయంలో పౌర్ణమి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. వేకువ జామునే మూలవిరాట్‌కు శనివారం కావడంతో ప్రత్యేకపూజలు, అభిషేకం నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను కళ్యాణ మండపం వద్ద ఏర్పాటు చేశారు. ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున జిల్లా నలుమూలల నుండి భక్తులు హాజరయ్యారు. ఉత్సవ మూర్తులకు వేదపండితులు పట్టువస్త్రాలు, వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించి కళ్యాణ ఘట్టాన్ని వేదపండితులు పూర్తి చేశారు. ఈ కళ్యాణ ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు పోటెత్తి కనుమరుగు చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.

చంద్రగ్రహణం రోజు రామాలయం మూసివేత

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : చంద్రగ్రహణం కారణంగా శనివారం సాయంత్రం 5 గంటల నుండి ఆదివారం 5 గంటల వరకు కోదండ రామాలయం మూసివేస్తున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. చంద్రగ్రహణం కారణంగా శనివారం స్వామి అమ్మవార్ల దర్శనం రద్దు చేసినట్లు టీటీడీ అధికారులు తెలిపారు. ఆదివారం ఆలయాన్ని శుద్ధి చేసి పుణ్యాహవచనం అనంతరం ఆలయంలో పూజా కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతాయని వారు తెలిపారు. ఆదివారం ఉదయం 6 గంటలకు రామాలయం దర్శనం చేసుకోవచ్చని టీటీడీ అధికారులు తెలిపారు.

డాక్యుమెంటు పోయినవి

డోర్ నెంబర్ 20/203, లలిత నగర్ కాలనీ, సంధ్యాలలో నివాసము ఉండే బి. వినోద్ కుమార్ S/o.శ్రీనివాసులు అను నాకు సంబంధించిన తిలక్ నగర్ కడప ఇంటికి సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ 1428/2007, 9443/2007, 9442/2007, 400/2013 సంధ్యాల నుండి ప్రొద్దుటూరుకు వెళుతుండగా మార్గ మధ్యలో పోయినవి. ఎవరికయినా దొరికిన యెడల ఈ క్రింది నెంబరుకు తెలియచేయగలరు.

ఫోన్: 8143610083

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

ప్రభుత్వ నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని పెనగలూరు మండలంలో 40 లక్షల రూపాయలతో నిర్మించిన సచివాలయాన్ని,21.80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, 17.50 లక్షల రూపాయలతో నిర్మించిన వైయస్సార్ విలేజ్ క్లినిక్ భవనాలను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఎపి స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ అభివృద్ధి విషయంలో వెనుకాడకుండా ముందుకు పోతున్నామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నూతన భవనాలను నిర్మిస్తున్నామన్నారు. కుల,మత,ప్రాంత రాజకీయం పక్షపాతం లేకుండా ప్రతి పేద వాడి ఇంటి ముంగిటకు సంక్షేమాన్ని తీసుకెళ్లామన్నారు.అణగారిన వర్గాలు బడుగు బలహీను వర్గాల పేదలకు పరిపాలనను చేరువ చేసిన ఘనత జగనన్న కే దక్కిందన్నారు. సమర్థవంతమైన న్యాయ కత్వం నాలుగు స్తంభాలుగా ప్రగతి పథంలో నడిపిస్తున్నామన్నారు.అన్ని వర్గాల వారికి పెద్ద పీట వేశామన్నారు. సాధికారిత అంటే ఏంటో చేసి చూపించామన్నారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, జెడ్పిటిసి సుబ్బరాయుడు, ఎంపిడిఓ వరప్రసాద్, తహశీల్దార్ శ్రీధరరావు, పిఆర్ డిఇఇ తిప్పన బాలనరసింహులు, ఎఇ బి.గంగులయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ ఆర్.వెంకటరమణ, మండల కన్వీనర్ చక్రపాణి, మాజీ సర్పంచ్ సానారెడ్డి సంబందిత అధికారులు పాల్గొన్నారు.

నారా భువనేశ్వరికి మద్దతు తెలిపిన కువైట్ ఎన్నారై టిడిపి నాయకులు

విశాలాంధ్ర -రాజంపేట: అధికారాన్ని అడ్డం పెట్టుకొని స్కిల్ స్కాం కేసులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ నిర్బంధంకు నిరసనగా, ప్రజలకు వైసీపీ ప్రభుత్వం చేసిన, చేస్తున్న కక్ష సాధింపు రాజకీయాలును ప్రజలకు వివరించాలని, వైసిపి ప్రభుత్వం చేస్తున్న స్కిల్, ఫైబర్ ,ఇన్నర్ రింగ్ రోడ్డు లో వాస్తవాలను ప్రజలకు వివరిస్తూ నిజం గెలవాలి అని యాత్రను చేపట్టిన నారా భువనేశ్వరికి మద్దతుగా శనివారం ఎన్ఆర్ఐ టిడిపి కువైట్, జనసేన నాయకులుతో కలిసి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కువైట్ ఎన్ఆర్ఐ టిడిపి ప్రధాన కార్యదర్శి మారోతు మల్లీ మాట్లాడుతూ నారా భువనేశ్వరి నిజం గెలవాలి బస్సు యాత్ర ద్వారా బాబు అక్రమ నిర్బంధాన్ని తట్టుకోలేక తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల, కార్యకర్తల అగిన గుండెల కుటుంబాలను పరామర్శించి వారికి మేమున్నాం అని భరోసా కల్పిస్తూ వారికి ఆర్థిక సహాయం చేస్తూ వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని నింపుతూ బస్సు యాత్ర దిగ్విజయంగా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ కౌన్సిల్ నెంబర్ కోడూరి వెంకట్, కోశాధికారి రాచూరి రేడి మోహన్, జనసేన నాయకుల, జిలకర మురళి, హరి రాయల్,ఎన్ఆర్ఐ టడిపి కోఆర్డినేటర్స్, కొలపనేని రమేష్, ముస్తక్ ఖాన్, ఓలేటి రెడ్డి చౌదరి, హేమంత్ రాయల్,శంకర్ యాదవ్, గుండె నాయుడు, మలిశెట్టి రవి, మహిళ నారాయణమ్మ,జనసేన ప్రసాద్, ఎన్ఆర్ఐ టడిపి కువైట్ సీనియర్ నాయకులు,కొల్లా నరసింహనాయుడు, తుమ్మల రత్నం నాయుడు, బాబుపోలారపు,నెట్టెం ప్రసాద్, ధరూర్ చంద్ర పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుని పరామర్శించిన నల్లారి

విశాలాంధ్ర-పీలేరు:- ఇటీవల విధులకు వెళుతూ ప్రమాదవశాత్తు ఆటో ఢీ కొని గాయాలవడంతో చికిత్స పొంది ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకొంటున్న నోబుల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, ప్రధానో పాధ్యాయుడు తాటిపర్తి గంగాధర్ ను తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పరామశించారు.గంగాధర్ స్వగ్రహం కోటపల్లె లో ఆయన ఇంటికెళ్లి ఆయనను పలకరించారు.ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రయాణాల పట్ల పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.కిషోర్ కుమార్ రెడ్డి రాకతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పెద్దఎత్తున చేరుకొన్నారు.

పార్టీలకు అతీతంగా మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె నియోజకవర్గం పరిధిలోని వాల్మీకిబోయ కులస్తులు పార్టీలకు అతీతంగా వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలను వాల్మీకీ రిజర్వేషన్ సాధన సమితి అధ్యక్షుడు పొదల నరసింహులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో చిత్తూరు బస్టాండ్ వాల్మీకి సర్కిల్లో వాల్మీకి మహర్షి విగ్రహానికి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా పొదల నరసింహులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వాల్మీకిబోయలు దళితులుగా, గిరిజన జాతులుగా నేటికీ కొనసాగుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అందుకు భిన్నంగా స్వార్థ రాజకీయ పార్టీలు తమ ఆధిపత్యం కోసం రెండువర్గాలుగా విభజించి నేటికీ పాలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండుదశాబ్దాల పాటు వాల్మీకిబోయల హక్కుల సాధనకై గిరిజన జాతిగా ప్రకటించాలని చేస్తున్న పోరాటాల ఫలితంగా మహర్షి వాల్మీకి జయంతిని అధికారికంగా నిర్వహించాలని.. గత ప్రభుత్వం ప్రకటించి అమలుచేయడంతో నేటికీ కొనసాగుతోందని, వాల్మీకిజయంతి రోజున సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షురాలు మాలతి మాట్లాడుతూ రాష్ట్రంలో వాల్మీకిబోలను గిరిజనులుగా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన కేబినెట్, అసెంబ్లీ తీర్మానాలపై కేంద్రంపై ఒత్తిడిచేసి రానున్న ఎన్నికల లోపు గిరిజనులుగా గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొగ్గిటి క్రిష్ణమూర్తి, మారా కృష్ణమూర్తి, ఉడుము శంకర, సరోజమ్మ, గౌరమ్మ, కమలమ్మ, గాయిత్రి, శ్రీనివాసులు, కమలాకర్, గిరిధర్, కాటినేని సూరి, శ్రీరాములు, మల్లికార్జున, ఈశ్వర్, రామకృష్ణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

విద్యతోపాటు క్రమశిక్షణ తప్పనిసరి

విశాలాంధ్ర -రాజంపేట: ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ చొప్ప గంగిరెడ్డి అన్నారు. శనివారం రాజంపేట ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఎంబీఏ, ఎంసీఏ డిగ్రీలు పూర్తి చేసుకున్న విద్యార్థులకు తాత్కాలిక ధృవపత్రాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ చింతా సుధాకర్, యోగివేమన యూనివర్సిటీ, ఉపకులపతి, వైఎస్సార్ కడప వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల సాధించిన విజయాలుపట్ల తమ హర్షం వెల్లబుచ్చుతూ విద్యార్థులకు మంచి విద్యతోపాటు క్రమశిక్షణ నేర్పించడం ఎంతో గొప్ప విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎంవి నారాయణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో విలువలు, వైఖరిని బట్టి భవిష్యత్తు నిర్ణయించబడుతుందని తెలియజేశారు. విద్యార్థులకు భవిష్యత్తులో అపజయాలు ఎదురైనప్పుడు ధైర్యం కోల్పోకుండా ముందుకు నడవాలని సూచించారు. అన్నమాచార్య విద్యాసంస్థలు అందిస్తున్న సదుపాయాలను వివరించారు. విద్యార్థులు ఉన్నతస్థానాలను అధిరోహించాలంటే క్రమశిక్షణ, సమయపాలన, సమాజంపట్ల బాధ్యత, మరియు అంకితభావం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎం మారుతీ ప్రసాద్, అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టిఎన్ రంగనాథమ్ వారి బృందం, డీన్స్, వివిధ విభాగాల విభాగాధిపతులు, అధ్యాపక బృందం, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి నాగముని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభివృద్ధే వైసిపి ప్రధాన లక్ష్యం: వైస్ ఎంపిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అభివృద్ధే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఓబనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని సింగిరివారిపల్లి గ్రామస్తులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ధ్వజారెడ్డి కి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉంటానన్నారు. సింగిరివారిపల్లి గ్రామ అబివృద్ధికి సహకరిస్తానన్నారు. మీ గ్రామ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అబివృద్ధికి కృషి చేయాలన్నారు.

వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శనీయం:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని, వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని జిల్లా కలెక్టర్ గిరిష పిఎస్ పేర్కొన్నారు. శనివారం స్థానిక రాయచోటిలోని కలెక్టరేట్ లో వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గిరిష పిఎస్ ముఖ్య అతిథిగా హాజరై వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరిష పిఎస్ మాట్లాడుతూ నేడు మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగ గా జరుపుకుంటున్నామన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అని తెలియజేయడానికి వాల్మీకి మహర్షి ఒక ఉదాహరణ అన్నారు. బోయ వర్గానికి చెందిన వాల్మీకి రామాయణాన్ని రచించి మహర్షి అయ్యాడన్నారు. సంస్కృత సాహిత్యంలో మొట్ట మొదటి శ్లోకం మనకు అందించిన మహనీయుడు మన మహర్షి వాల్మీకి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఏవో బాలకృష్ణ, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారి సందప్ప, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

జూనియర్ సివిల్ కోర్టు జడ్జి అంజని ప్రియదర్శిని

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి అంజని ప్రియదర్శిని పేర్కొన్నారు. శనివారం ఓబులవారిపల్లి మండలంలోని ఎపి గురుకుల పాఠశాలలో, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో మండల లీగల్ సర్వీస్ కమిటీ రైల్వేకోడూరు వారి అధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన డబ్బుతో పిల్లలు జల్సాలు చేయడం మానుకోవాలని సూచించారు.గుర్తు తెలియని వ్యక్తులు చిన్న పిల్లలను, యువకులను మత్తు పదార్థాలకు బానిసలను చేసి ఇతర దేశాలకు విక్రయిస్తున్నారన్నారు. అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడడం చట్ట రీత్యా నేరమన్నారు. ఎన్ డి పిఎస్, మోటార్ వాహనాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులపై పోలీసు కేసులు నమోదు అయితే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులవుతారన్నారు. మోటారు బైకులలో అతివేగంగా డ్రైవింగ్ చేయడం మానుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎం.సురేష్ రెడ్డి, ఎం.శంకరయ్య, బివి రమణయ్య, ఎస్ మూకాంబిక, కోర్టు టైపిస్టు భ్రమరాంబ, ఎపి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మన్సూర్ ఆలీ, పోలీసు కానిస్టేబుల్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల పథకాలపై అవగాహన కల్పించాలి

రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

విశాలాంధ్ర-పీలేరు:- రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల కోసం ప్రత్యేకించి అమలు చేస్తున్న పథకాలపై ముస్లిం మైనారిటీలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. శనివారం ఆయన కలికిరిలోని ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణ కేంద్రం, గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి మైనారిటీల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్నారని, నాలుగేళ్ల పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక మైనారిటీ సబ్ ప్లాన్ విధానంలో డీబీటీ విధానంలో ముస్లింలకు వైసీపీ ప్రభుత్వం రూ. 12,855 కోట్ల సాయం అందించినట్లు తెలిపారు. అలాగే అమ్మ ఒడి ద్వారా 3.06 లక్షల మంది తల్లులకు ఆర్థిక భరోసా, విద్యా దీవెన పథకం ద్వారా 1.83 లక్షల మంది మైనారిటీ విద్యార్థులకు సాయం అందించడం జరిగిందన్నారు. పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో వైసీపీ ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు రూ.వంద కోట్లకు పైగా లబ్ది చేకూరిందన్నారు. ముస్లిం మైనారిటీల సామాజిక అభివృద్ధి ధ్యేయంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని, రాయలసీమ జిల్లాల్లోనూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు ముస్లిం మైనారిటీలను తమ కుటుంబ సభ్యులుగా పరిగణిస్తూ సామాజికాభివృద్ధికి చేయూతను అందిస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తో ఒప్పందాన్ని కుదుర్చుకొని నిరుద్యోగ యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. అలాగే రాష్ట్రంలోని 26 జిల్లాల్లోనూ ఉర్దూ భాషను ద్వితీయ అధికార భాషగా అమలు చేస్తున్న ఘనత కూడా వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. సిబ్బంది ప్రభుత్వం ముస్లిం మైనారిటీల కోసం అమలు చేస్తున్న పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, మైనారిటీలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. ఉర్దూ అకాడమీ ఉద్యోగుల వేతనాలను పెంచేందుకు కూడా చర్యలు తీసుకున్నట్లు, ఈ అంశం గురించి ఇటీవల జరిగిన పాలకమండలి సమావేశంలో తీర్మానాన్ని ఆమోదించామన్నారు. ఈనెల 11న నంద్యాల జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయిలో మైనారిటీ సంక్షేమ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. నంద్యాలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే మైనారిటీ సంక్షేమ దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి మైనారిటీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఇన్చార్జి నాజియా, గ్రంథాలయాధికారి జావీద్ హుస్సేన్ పాల్గొన్నారు.

కారణజన్ముడు శ్రీ వాల్మీకి మహర్షి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని లక్కిరెడ్డిపల్లి లో బీసీ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ భరత్ కుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి కారణ జన్ముడని శ్రీరాముని జీవిత చరిత్రను రామాయణం రూపంలో దేశ ప్రజలకు అందించిన దైవాంశ సంభూతుడు అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ వైస్ చైర్మన్ విజయభాస్కర్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన రామాయణంలో పుత్ర వాత్సల్యాన్ని అన్నదమ్ముల అనురాగాన్ని భార్యాభర్తల బంధాలు ఏవిధంగా ఉండాలో చాలా చక్కగా వివరించారు అన్నారు. అయ్యప్పగురు స్వామి, వెంకటరమణయ్య మాట్లాడుతూ వాల్మీకి మహర్షి చాలా గొప్ప మహిమాన్వితుడని విష్ణు స్వరూపమే వాల్మీకి మహర్షి అని అతను ఏ ఒక వర్గానికో చెందిన వ్యక్తి కాదని సర్వ జనానికి దైవాంశ సంభూతుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పి. వెంకటస్వామి, బసయ్య, రవి, రాజా, హరి, రమణయ్య, సుబ్బయ్య, కృష్ణ, వెంకటరమణ, మొదలగువారు పాల్గొని ఘనంగా వాల్మీకి జయంతిని జరుపుకున్నారు.

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జిల్లా జడ్జి

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని బండపల్లి పంచాయతీ ప్రేమాలయం వృద్ధాశ్రమను శనివారం ఐదవ అదనపు జిల్లా జడ్జి ఎన్ కృష్ణన్ కుట్టి సందర్శించి వృద్ధులకు పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధాశ్రమ పరిసరాలను పరిశీలించారు. వృద్ధులకు రావలసిన బెనిఫిట్స్ ఏమైనా ఉంటే వారికి అందే విధంగా సహకరిస్తాన్నారు. పెన్షన్లు రేషన్ అదేవిధంగా చేస్తామన్నారు వృద్ధాశ్రమంలో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కోఆర్డినేటర్ సుబ్బయ్య వృద్ధాశ్రమం మేనేజ్మెంట్ ధర్మేందర్ రెడ్డి ఉన్నారు.

రక్తదానం చేసిన ఎస్సై సిబ్బంది

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శనివారం రాయచోటి ఎస్పీ కార్యాలయం సమీపంలో రక్త దానం చేసినట్లు ఎస్సై రామకృష్ణారెడ్డి తెలిపారు. సుండుపల్లె పోలీసు స్టేషన్ నుండి ఎస్ఐతో పాటు నలుగురు సిబ్బంది రక్తదానం చేశారు.

పోలింగ్ బూతుల అధ్యక్షుల నియామకం

విశాలాంధ్ర -నందలూరు :: మండలంలోని కుంపిణీపురం గ్రామంలో నందలూరు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఆంధ్ర శివారెడ్డి అధ్యక్షతన శనివారం సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ రామ్ జగదీశ్ స్వామి, జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనందగజపతిరాజు విచ్చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని 35 పోలింగ్ బూతులకు అధ్యక్షులను నియమించగా, నవంబర్ నెల రెండవ తారీఖున ఆంధ్ర రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుపాటి పురందరేశ్వరి విచ్చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు హరి ప్రసాద్, జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి సురేష్ రాజు, సీనియర్ నాయకులు విట్టల్ స్వామి , ఆదినారాయణ యువ మోర్చ్ అధ్యక్షులు చుక్క శ్రీనివాసులు, కుంపినిపూరం బూత్ అధ్యక్షుడు భద్రి స్వామిలు పాల్గొన్నారు.

నాగమ్మ తల్లి కుటుంబానికి అండగా సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఓబులవారిపల్లి సిపిఐ మండల కార్యదర్శి సి నాగమ్మ తల్లి ఇంద్రాతి లక్ష్మమ్మ కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య భరోసా ఇచ్చారు.వై కోట దళితవాడకు వెళ్లి లక్ష్మమ్మ మృతదేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఆమె మృతికి సంతాపం వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.మహిళా సమాఖ్య అన్నమయ్య జిల్లా కార్యదర్శి మర్రి సుమిత్రమ్మ, డిహెచ్ పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు మోడి శివయ్య, సిపిఐ మండల కార్యదర్శులు రాజబోయిన సెల్వం కుమార్(పుల్లంపేట), గానుగపెంట ఆదినారాయణ (పెనగలూరు),కేశం ప్రసాద్ (చిట్వేల్), ఓబులవారిపల్లి సిపిఐ మండల కార్యవర్గ సభ్యురాలు మడగలం రోజమ్మ, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొని నివాళులు అర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

వడ్డేర్లు ఆర్థికంగా ఎదకాలన్నదే చైతన్య సభ

విశాలాంధ్ర-పీలేరు:- రాష్ట్రంలోని వడ్డెర్లు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలన్నదే సామాజిక చైతన్య కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వడ్డెర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ఏఎంసీ చైర్మన్ యల్లయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అయినా కూడా నిరుపేదలైన వడ్డెరలను సామాజికముగా, ఆర్థికముగా, రాజకీయంగా విద్య, ఉద్యోగ పరంగా వెనుకబడి ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డెర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమావేశం ఏర్పాటు చేసి అందులో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డిలతోపాటు ముఖ్యసభలో ముఖ్య అతిథులుగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ వడ్డెర్ల చైతన్య సదస్సులో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ గుంటూరు చంద్రగిరి ఏసురత్నం, ఏపీ వడ్డెర్ల కార్పొరేషన్ చైర్మన్ దేవల్ల రేవతి, పులివెందుల మున్సిపల్ చైర్మన్ వల్లపు వరప్రసాద్, రాష్ట్ర వడ్డెర్ల జేఏసీ చైర్మన్ వేముల సుబ్బారావు,వడ్డేర్ల కమ్యూనిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు గోడిండ్ల వెంకటేష్, ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీకాంతయ్య లను ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

రాజంపేటలో ఘనంగా వాల్మీకి జయంతి

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణంలోని బైపాస్ శనివారం వాల్మీకి జయంతినీ వాల్మీకి విగ్రహం వద్ద వాల్మీకి సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి పాల్గొనీ ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ధర్మాన్ని ఎలా రక్షించాలో వాల్మీకి మహర్షి తన రామాయణం ద్వారా ప్రజలకు అందించారని మనిషి సన్మార్గంలో నడిచేందుకు ఆయన చేసిన కృషిని అభినందించారు.ఈ కార్యక్ర మంలో వాల్మీకి సంఘం నాయకులు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఈశ్వరయ్య పెంచలయ్య, శంకరయ్య శ్రీహరి, నాగరాజ, నరసింహ, గణేష్, మని,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రక్త దానం ప్రాణ దానంతో సమానం: ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటీ: అన్నీ దానాలలో" రక్త దానం చాలా ప్రధానమైనదని జిల్లా ఎస్పీ బి క్రిష్ణా రావు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం రక్తదాన శిబిరాన్ని జిల్లా యస్.పి ప్రారంభించారు. శాంతి భద్రతల రక్షణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలను స్మరించుకోవడం మన భాద్యత అని ఎస్పీ అన్నారు. సమాజం కోసం వారు, వారి కుటుంబాల త్యాగాలు ఎన్నటికీ మరువరానివన్నారు. ఈ శిబిరం ద్వారా119 మంది రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ వైద్యులు భార్గవ్, మహేశ్వర రాజు, సాజద్, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన రఫీ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో అదనపు ఎస్పీ డాక్టర్ వి.బి.రాజ్ కమల్, ఏఆర్ డీఎస్పీ పి. మహబూబ్ భాష, జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్ లలో, ఏ ఆర్ విభాగంలో విధులు నిర్వహించే పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, జిల్లాలోని పౌరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-రామసముద్రం: రామాయణ గ్రంథ రచయిత వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు శనివారం రామసముద్రం మండలంలో ఘనంగా నిర్వహించారు స్థానిక చెక్పోస్ట్ కూడలిలో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. అనంతరం స్థానిక పురవీధులలో వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగించారు. ఉచితంగా భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక వాల్మీకి వీధి వాసులు మాట్లాడుతూ వాల్మీకి రామాయణ గ్రంధాన్ని రచించి పునీతులయ్యారని కొనియాడారు.కార్యక్రమంలో మబ్బు వారి పేట శ్రీనివాసులు వెంకటరమణ అంజప్ప నరసింహులు చంద్రప్ప విజయ్ కుమార్ రఘు సుబ్రహ్మణ్యం సుబ్బు కృష్ణమూర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రహణం కారణంగా రామాలయం మూసివేత

విశాలాంధ్ర-పీలేరు: పట్టణంలో చంద్రగ్రహణం కారణంగా శనివారం సాయంత్రం ఐదు గంటలకు శ్రీ పట్టాభి రామస్వామి ఆలయం మూసి వేయడం జరిగింది.ప్రతిరోజు రాత్రి 8 గంటల వరకు సమయం ఉండేది .గ్రహణం కారణంగా పట్టణంలో పలు ఆలయాలు మూసి వేశారు.ఆదివారము ఉదయం 6 గంటలకు గ్రహణ సంబంధిత పూజా నియమ కార్యక్రమాలు చేసి ఆలయాలు తెరవడం జరుగుతుంది.

వాల్మీకి పురంలో వాల్మీకి మహర్షి జయంతి

విశాలాంధ్ర-పీలేరు:- వాల్మీకిపురంలో వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి సోదరులు మొదటగా శ్రీపట్టాభిరామాలయంలోని సీతా సమేత రాములవారికి, వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పట్టణ పొలిమేరలోని పంచముఖ ఆంజనేయస్వామి వద్ద ఏర్పాటుచేసిన శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేసి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. జైశ్రీరామ్ జై వాల్మీకి అంటూ నినాదాలు చేశారు. సహపంక్తి భోజనాలు చేశారు.వాల్మీకులను ఎస్టీ జాబితాలో పునర్దరించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు బ్యాంకు రెడ్డప్ప, ఫణి కుమార్ ,రెడ్డి రామ్, దండువారిపల్లి రమణ, సాకే శ్రీనివాసులు, సదా, చిన్న రెడ్డప్ప, గంగులప్ప, రాజేష్, రమేష్, కుందేలు శివ, పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలలో రక్త పరీక్షలు

విశాలాంధ్ర-పీలేరు:- వాల్మీకిపురం ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు శనివారం కళాశాల జువాలజీ విభాగం వారి సహకారంతో ఎన్ఎస్ఎస్ ఆర్ సి వారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ జే కృష్ణమూర్తి ప్రారంభించారు.ఈ కార్యక్రమమునందు కళాశాలకు చెందిన జువాలజీ విభాగం విద్యార్థిని విద్యార్థులు మిగిలిన విద్యార్థిని విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించి వారి యొక్క బ్లడ్ గ్రూప్ నిర్ధారణ వారికి తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ మలిగి రాఘవరెడ్డి, జీ ఎన్ సుదర్శన్, మరియు ఆర్ ఆర్ సి కోఆర్డినేటర్ డాక్టర్ పి జ్యోతి, జువాలజీ విభాగం లెక్చరర్ ఎల్ విజయలక్ష్మి, కళాశాల ఐక్య సి కోఆర్డినేటర్ డాక్టర్ నారాయణస్వామి, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనం తనిఖీ

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రంలోని స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని మండల విద్యాశాఖాధికారి పిల్లి నాగరాజు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం చేశారు.విద్యార్థులకు శనివారం మెను ప్రకారం భోజనంతో పాటు స్వీటు,రాగి సంగటి,మజ్జిగ,రసము,పప్పు, అందించారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా ఎప్పటికప్పుడు తాజా కూరగాయాలతో మధ్యాహ్నం భోజనం వండాలని వంట ఏజన్సీ వారికి సూచించారు.విద్యార్థులు వ్రాత నైపుణ్యం మరింత మెరుగు పరుచుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యను అలవర్చుకోవాలన్నారు.సిలబస్ షెడ్యూల్ ప్రకారం పూర్తి చెయ్యాలని ఉపాధ్యాయులకు సూచించారు.

డాక్యుమెంట్స్ దారపోయినవి

మాదిన భాస్కర్ తండ్రి మాదిన గంగప్ప, నివాసము ఇంటి నెం. 3-169-158బి, రామారావు కాలని H/o బి.కే.పల్లి, మదనపల్లి టౌన్& మండలం అన్నమయ్య జిల్లా. నేను రామారావు కాలని నుండి మదనపల్లెకి పోవు తుండగా నాయొక్క ఒరిజినల్ పట్టా, పట్టాదార్ పాస్బుక్ మరియు సేల్ అగ్రిమెంట్ దారిలో ఎక్కడో దారిపోయినవి. డాక్యుమెంట్ వివరాలు పట్టా నెంబర్ 40/4/1047 డేటెడ్ 22.06. 1998అండ్ పట్టాదార్ పాస్బుక్ నెం.100581 ఖాతా నెంబర్.584. పై డాక్యుమెంట్ ఎవ్వరికైన దొరికినయెడల పై అడ్రస్కుగానీ, క్రింది ఫోన్ నెంబర్రుకుగాని తెలుపగలరు. అట్లు తెలిపిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును. **ఫోన్: 97015 79101**

కర్నూలులో జోనల్ స్థాయి రొయ్యలు, చేపల ఫుడ్ ఫెస్టివల్- కలెక్టర్ గిరీష

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:కర్నూలులోని రావూరి గార్డెన్స్ లో నవంబర్ 3, 4, 5వ తేదీలలో జోనల్ స్థాయి (ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల స్థాయిలో) రొయ్యలు మరియు చేపల ఫుడ్ ఫెస్టివల్ జరగనుందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్... రొయ్యలు మరియు చేపల ఫుడ్ ఫెస్టివల్ కు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... రొయ్యలు, చేపలు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలందరికీ తెలిపేందుకు కర్నూలులో జోనల్ స్థాయి ఫుడ్ ఫెస్టివల్ జరగనుందన్నారు. ఈ ఫిష్ ఫెస్టివల్ ను అన్నమయ్య జిల్లా ప్రజలు కూడా సందర్శించి వాటిని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తెలుసుకొని తమ తమ భోజనంలో వీటిని భాగంగా చేసుకోవాలని సూచించారు. జిల్లా మత్స్య శాఖ అధికారి సుస్మిత మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లా ప్రజలకు రొయ్యలు, చేపలలో ఉండే పోషక విలువల గురించి అవగాహన కల్పించేందుకు ఫుడ్ ఫెస్టివల్ ని కర్నూలులోని రావూరి గార్డెన్స్ నందు నిర్వహించడం జరుగుతోందన్నారు. రొయ్యలు, చేపల మీద అవగాహన సమావేశాలు నిర్వహిస్తారని, ప్రజలందరూ అటువంటి సమావేశాలలో పాల్గొనాలని తెలిపారు.

కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించిన ఆరోగ్య సిబ్బంది

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మాధవరం -2 వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ పరిధిలోని కాల్వపల్లె నందు శనివారం కుష్టు వ్యాధి గురించి గ్రామస్తులతో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కుష్టు వాదిగ్రస్తుడి పాదాలకు ఉన్న పుండ్లుకు హైడ్రోజన్ పెరాక్సైడ్ తో శుభ్రం చేసి,పోవైడిన్ పూత పూసి కట్టు కట్టడం, మందులు మాత్రలు అందజేయడం జరిగింది. అలాగే కుష్టు వాదిగ్రస్తుడి పాదాలకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయడానికి సిబ్బంది కొలతలు తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో యండపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి గ్రామస్తులకు ఉద్దేశించి మాట్లాడుతూ హాన్సెన్స్ వ్యాధి లేదా హాన్సేనియాసిస్ అని కూడా పిలవబడే కుష్టు వ్యాధి అనేది నెమ్మదిగా పెరుగుతున్న బ్యాక్టీరియా మైకోబాక్టీరియం లెప్రే లేదా మైకోబాక్టీరియం లెప్రోమాటోసిస్ వల్ల కలిగే దీర్ఘకాలిక అంటు వ్యాధియని తెలిపారు. ఈ బ్యాక్టీరియా నెమ్మదిగా పెరుగుతుందని, దాని లక్షణాలను చూపించడానికి దాదాపు 20 సంవత్సరాలు పట్టవచ్చని, కుష్టు వ్యాధి తీవ్రమైన అంటువ్యాధి కాదని , ప్రారంభ రోగ నిర్ధారణ మరియు నిర్వహణతో, సంక్రమణను నయం చేయవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ షేక్ షహనాజ్,ఏయన్ యం బి. శ్రీవిద్య, ఆశా కార్యకర్త కె.గీతారాణి తదితరులు పాల్గొన్నారు

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి

గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో 100% పూర్తి చేయాలి

- జల్ జీవన్ మిషన్ లక్ష్యాన్ని సాధించాలి..- జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ గిరిష పిఎస్ వైద్యాధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జగనన్న ఆరోగ్య సురక్ష, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో, జల్ జీవన్ మిషన్, ఎంజిఎన్ఆర్ఇజిఎస్, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి లోటుపాట్లు ఎదురు కాకుండా కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించి ఉచితంగా మందులు ఇవ్వాలన్నారు. క్యాంపులు ఉదయం 9:30 గంటలకు ప్రారంభించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యంగా క్యాంపులను మొదలుపెట్టరాదన్నారు. ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం అధికారులు ఎలాంటి ఇబ్బంది లేకుండా క్యాంపుల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. మెడికల్ ఆఫీసర్లు క్యాంపు ఏర్పాటు చేసే ముందు రోజే స్పెషలిస్ట్ డాక్టర్లతో సంప్రదించి వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.

క్యాంపుల్లో అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకుని ప్రతి ఒక్క పేషెంట్ వివరాలు తప్పక నమోదు చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ పరిధిలో గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో సర్వే 100 శాతం పూర్తి చేయాలన్నారు. 5 నుంచి 18 ఏళ్ల మధ్య వయసు ఉన్న చిన్నారులను ఖచ్చితంగా బడిలో చేరేలా చూడాలని, ఇందుకోసం మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బడి బయట ఎవరు ఉండకూడదనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేయడం జరుగుతోందని ఈ విషయాన్ని విద్యాశాఖ అధికారులు గుర్తించి మీకు కేటాయించిన లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. జల్ జీవన్ మిషన్ లక్ష్య సాధనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలు, ప్రాధాన్యతను గుర్తిస్తూ ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి కనెక్షన్ సదుపాయం కల్పించాలని కలెక్టర్ ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా చేసే పైపులైన్లు పంపింగ్ నుండి ఇంటి కుళాయి వరకూ ఎక్కడ కూడా లీకేజీలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ సచివాలయాల వారీగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి పథకాల అమలు పనితీరును మెరుగు పరిచేందుకు క్రమం తప్పకుండా త్రాగునీటి నాణ్యతా పరీక్షలను నిర్వహించాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి ప్రతి ఒక్కరికి పని దినాలు కల్పించాలన్నారు. పనిచేసే ప్రాంతంలో కూలీలకు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నీరు, సేమియానా, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, వంటి అన్ని వసతులు కల్పించాలన్నారు.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లో ఎండ గడుతాం

డిసిసి అధ్యక్షుడు షేక్అల్లా బకష్ ఉద్ఘాటన

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఎన్డిఏ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్లగా దేశాన్ని పూర్తిగా ప్రైవేటీకరించి దేశ సంపద మొత్తాన్ని కేంద్రంలోని బిజెపి పాలనలో తమకు కావలసిన వ్యక్తులకు, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టిందని, మతం పేరిట ప్రజలను వేరు చేస్తున్నారని, ప్రలోభాలతో, నిర్బంధాలతో ప్రతిపక్షాలను బలహీన పరుస్తున్నారని డిసిసి అధ్యక్షుడు షేక్అల్లా బకష్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగం పట్ల విశ్వాసం లేదు, న్యాయ వ్యవస్థల పట్ల గౌరవం లేదు, ఎస్సీ ఎస్టీ మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకులుగా చూసే నీచాతి నీచమైన పాలన సాగుతుంది. అధికారం మొత్తం ఒకరిద్దరు చేతుల్లోనే కేంద్రీకృతమైందని, మంత్రులు ఉత్సవ విగ్రహాలుగా మారారని స్థానిక సంస్థలు నిర్వీర్యం అయిపోయాయి అని ఆయన చెప్పారు.అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు గా పదవి స్వీకరించిన తర్వాత శనివారం తమపార్టీకార్యాలయంలోమొదటి సారిగా ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి, బిజెపి ల పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, చీకటి పాలన సాగుతుందని, వ్యక్తి స్వేచ్ఛ నశించి పోయిందని ఆయన అన్నారు.పిసిసి మార్గదర్శకత్వంలో త్వరలో జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎక్కడిక్కడ యాత్రలు సాగుతాయి. ప్రజలను చైతన్య పరచడమే లక్ష్యంగా సాగే ఈ యాత్రలను విజయవంతం చేద్దాం. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలలో ఎండగడుతాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి, చిన్నమండెం మండల అధ్యక్షులు రమణ, నూరుల్లా పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇవ్వాలి

-ఐపిఈ భానుమూర్తిరాజు

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గ పరిధిలోని చిన్నమండెం మండలంలోని కస్తూరిబా పాఠశాలను ఐపిఈ భానుమూర్తిరాజు తనిఖీ చేసారు.. వ్యాయామ ఉపాధ్యాయినీ పనితీరు గురించి విద్యార్థుల క్రీడాప్రతిభ గురించి ఆరా తీసినట్లు వారు తెలిపారు. ప్రతి పాఠశాల నుండి విద్యార్థులు జాతీయపోటీల్లో పాల్గొనేలా శిక్షణ ఇవ్వాలని వారు సూచించారు. విద్యార్థులు శారీరక ఆరోగ్యం పై ద్రుష్టి పెట్టాలని వారు సూచించారు. వ్యాయమా విద్యా తనిఖీ అధికారులు వెంట ఏపీ పి ఎ టి అండ్ ఎస్ ఈ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి వీరంజనేయులు ఉన్నారని వారు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు వారి విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.

సీఎం జగన్ అక్రమాలు ప్రజలు గమనిస్తున్నారు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సీఎం జగన్ అక్రమాలు ప్రజలు గమనిస్తున్నారని ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి పట్టణం భట్టువీధి 28వ వార్డులో బాబుతో నేను భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన ప్రజావేదికలో రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి అక్రమాలను ప్రజలందరూ గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీకి పుట్టగతులు లేకుండా పోవడం ఖాయమని అన్నారు. అంతేకాక ఏ ఆధారం లేకుండా అరెస్టు చేశారని నారా లోకేష్ బాబు తలపెట్టిన యువగలం పాదయాత్ర కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక జగన్ ప్రభుత్వం నియంతల వ్యవహరిస్తుందని తెలిపారు. పేద ప్రజల బతుకుల్లో తెలుగు రావాలంటే చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆయన ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో కరపత్రం ను ఇంటింటికి అందజేస్తూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు విధానాన్ని వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడు గారి ముఖ్యమంత్రిగా తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలీ, వక్స్ బోర్డ్ మాజీ సభ్యులు అమీర్ జాన్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ ఎస్.కే.హుస్సేన్, రామకృష్ణ గౌడ్ హుస్సేన్, సుబహాన్, మంజూర్, ఆట్టావుళ్ళ, శివారెడ్డి, వలి, చాన్ భాషా, మహబూబ్ వలి, సాయి, గంగయ్య, కొట్టే చలపతి, రషీద్, సర్దార్ అలీ ఖాన్, గ్రందే గంగాదర్, కిరణ్, ఇలియాజ్, హాజీ, మన్సూర్, ఫారూక్, శివారెడ్డి, రెహమాన్,ఇస్మాయిల్ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

గబ్బిలం... వ్యసాయంలో కీలకం

విశాలాంధ్ర-పీలేరు:రాబోయే నెలల్లో సాయంత్రం ఆకాశంలో తక్కువ గబ్బిలాలు ఎగసిపడతాయి. కొన్ని జాతులు నిద్రాణస్థితికి వెళ్ళే సంవత్సరం ఇది, ఇరుకైన రాతి పగుళ్లలో లేదా గుహలలో హాయిగా చలికాలం గడవడానికి.అదృష్టవశాత్తూ, ఈ అదృశ్యం కాలానుగుణంగా మాత్రమే. ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థల పనితీరుకు గబ్బిలాలు కీలకం. ఇవి పర్యావరణంలో పోషకాలను సైకిల్ చేయడంలో సహాయపడతాయి మరియు మొక్కలను పరాగసంపర్కం చేస్తాయి. ఇవి వ్యవసాయాన్ని నష్టపరిచే పురుగులను కీటకాలను తింటూ పురుగుమందుల అవసరాన్ని తగ్గిస్తాయి.

పురుగుమందుల అవసరాన్ని తగ్గిస్తాయి. జీవవైవిధ్యానికి సూచికలుగా గబ్బిలాలు

గబ్బిలాలు మన స్థానిక వన్యప్రాణులలో ముఖ్యమైన భాగం, భారతదేశ అన్ని క్షీరద జాతులలో దాదాపు మూడింట ఒక వంతు ఉన్నాయి మరియు చిత్తడి నేలలు, అడవులు, వ్యవసాయ భూములు మరియు పట్టణ ప్రాంతాల వంటి విస్తృత శ్రేణి ఆవాసాలను ఆక్రమించాయి. అవి సాధారణ రాత్రిపూట కీటకాల యొక్క అగ్ర మాంసాహారులు, భూ వినియోగ పద్ధతుల్లో మార్పులకు సున్నితంగా ఉంటాయి. కాబట్టి అవి పర్యావరణ స్థితి గురించి మాకు చాలా చెప్పగలవు. అవి ఎదుర్కొంటున్న ఒత్తిళ్లు - ప్రకృతి దృశ్యం మార్పు, వ్యవసాయ తీవ్రత, అభివృద్ధి, ఆవాసాల విచ్ఛిన్నం వంటి అనేక ఇతర వన్యప్రాణుల జాతులకు కూడా సంబంధితంగా ఉంటాయి, ఇవి భారతదేశ వన్యప్రాణుల విస్తృత ఆరోగ్యానికి అద్భుతమైన సూచికలుగా మారాయి.

పరాగ సంపర్కాలుగా గబ్బిలాలు

మామిడి, అరటి, దురియన్, జామ మరియు కిత్తలి (టేకిలా తయారు చేయడానికి ఉపయోగించే) జాతులతో సహా 500 కంటే ఎక్కువ వృక్ష జాతులు తమ పువ్వులను పరాగసంపర్కం చేయడానికి గబ్బిలాలపై ఆధారపడతాయని చాలా మందికి తెలియదు. కాబట్టి, మీరు తదుపరిసారి టేకిలా తాగినప్పుడు లేదా మామిడి పండు తిన్నప్పుడు, గబ్బిలాలకు ధన్యవాదాలు చెప్పండి! గబ్బిలాల ద్వారా మొక్కల పరాగసంపర్కాన్ని చిరోప్టెరోఫిలీ అంటారు.

గబ్బిలాలచే పరాగసంపర్కం చేయబడిన మొక్కలు తరచుగా లేత రాత్రిపూట పువ్వులు కలిగి ఉంటాయి. (దీనికి విరుద్ధంగా, తేనెటీగలు ఎక్కువగా ప్రకాశవంతమైన, పగటిపూట పువ్వులకి ఆకర్షితులవుతాయి). ఈ పువ్వులు తరచుగా పెద్దవి మరియు గంట ఆకారంలో ఉంటాయి మరియు కొన్ని గబ్బిలాలు వాటి దిగువన ఉన్న తేనెను చేరుకోవడానికి ప్రత్యేకంగా అభివృద్ధి చెందాయి. ఈక్వెడార్ లోని ట్యూబ్-లిప్డ్ నెక్టార్ బ్యాట్ మరియు మెక్సికోలోని పసిఫిక్ తీరంలో మాత్రమే నివసించే అరటి గబ్బిలం రెండూ ఈ ఖచ్చితమైన కారణంతో అసాధారణంగా పొడవైన నాలుకలను కలిగి ఉంటాయి.

ట్యూబ్-లిప్డ్ నెక్టార్ బ్యాట్ నాలుక దాని శరీర పొడవు కంటే ఒకటిన్నర రెట్లు ఎక్కువ.

ఈ మొక్కలు తమ పువ్వులను పరాగసంపర్కం చేయడానికి గబ్బిలాలపై ఆధారపడుతుండగా, గబ్బిలాలు జీవించడానికి ఈ మొక్కల పండ్లు మరియు పువ్వులపై కూడా ఆధారపడతాయి. ఈ జటిలమైన వ్యవస్థకు భంగం కలిగించడం తీవ్రమైన పరిణామాలను కలిగిస్తుంది. ఉదాహరణకు, మెక్సికోలో, కిత్తలి మొక్కల పరాగసంపర్కానికి పాక్షికంగా బాధ్యత వహించే తక్కువ పొడవైన ముక్కు గల గబ్బిలం, మెస్కల్ మరియు టేకిలాను తయారు చేయడానికి ఉపయోగిస్తారు. అయినప్పటికీ, మెజారిటీ టేకిలా ఉత్పత్తిలో, రైతులు దాని పువ్వులు పూయడానికి ముందు మొక్కను పండిస్తారు, అంటే ఇది క్లోనింగ్ ద్వారా పునరుత్పత్తి చేయాలి. ఇది గబ్బిలాలకు చెడ్డది, ఎందుకంటే అవి పువ్వులను తింటాయి మరియు వాటిని పరాగసంపర్కం చేస్తాయి. కిత్తలి పంటలకు కూడా ఇది చెడ్డది, ఎందుకంటే వాటికి వైవిధ్యం లేదు - ఒక వ్యవసాయ ప్రాంతంలోని అన్ని టేకిలా మొక్కలు కొన్ని క్లోన్ల కంటే తక్కువగా గుర్తించబడ్డాయి. ఈ వ్యాధి ఇటీవల కొన్ని ప్రాంతాలలో కిత్తలి మొక్కలలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ నాశనం చేసింది, పరాగసంపర్కం ద్వారా మరింత కిత్తలి మొక్కలు పుష్పించే మరియు పునరుత్పత్తిని అనుమతించడం ద్వారా నివారించబడవచ్చు.

కీటకాల నియంత్రణ

అన్ని బ్యాట్ జాతులలో 70% పైగా కీటకాలను తింటాయి మరియు కీటకాల సంఖ్యను నియంత్రించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. గబ్బిలాలు మీ రక్తాన్ని పీల్చుకోవు - కానీ అవి రక్తాన్ని పీల్చే దోమలను తొలగించడంలో సహాయపడతాయి!

ప్రపంచంలోని దాదాపు అన్ని గబ్బిలాలు క్రిమిసంహారకాలు - అవి కీటకాలను మాత్రమే తింటాయి. కీటకాలను తినే గబ్బిలాలు పంటలు మరియు తోటలను కీటకాలనుండి దూరంగా ఉంచడానికి గొప్పగా

ఉపయోగపడుతాయి. బ్రెజిలియన్ ఫ్రీ-టెయిల్డ్ బ్యాట్ పత్తి వ్యవసాయంలో ముఖ్యమైన "కీటకాల నిర్వహణ సేవ"గా గుర్తించబడింది. గబ్బిలాలు కొన్ని ప్రాంతాలలో చాలా కీటకాలను తింటాయి కాబట్టి, అవి పురుగుమందుల స్ప్రేల అవసరాన్ని కూడా తగ్గిస్తాయి.

గబ్బిలాలు వ్యవసాయానికి విలువైన సేవను అందించగలవు, కొన్ని వ్యవసాయ పద్ధతులు గబ్బిలాలపై హానికరమైన ప్రభావాన్ని చూపుతాయి. పురుగుమందుల వాడకం పెరగడం వల్ల పురుగుల ఆహారం లేకపోవడం వల్ల గబ్బిలాలు ఆకలితో ఉంటాయి. వ్యవసాయ భూములలో ముళ్లపొదలు మరియు అడవులను నాశనం చేయడం కూడా ఆందోళన కలిగిస్తుంది, ఎందుకంటే గబ్బిలాలు ఈ లక్షణాలపై ఆధారపడటం, వేటాడటం మరియు చుట్టూ తిరగడం వంటివి.

గబ్బిలాలు సీడ్ డిస్పర్సర్స్,రీఫారెస్టర్స్

పక్షుల్లాగే, కొన్ని గబ్బిలాలు చెట్లు మరియు ఇతర మొక్కల విత్తనాలను వ్యాప్తి చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కొన్ని ఉష్ణమండల పండ్ల గబ్బిలాలు పండ్లను జీర్ణం చేస్తున్నప్పుడు వాటి లోపల విత్తనాలను తీసుకువెళతాయి, ఆపై అసలు చెట్టు నుండి చాలా దూరంగా విత్తనాలను విసర్జిస్తాయి. ఈ విత్తనాలు వాటి స్వంత రెడీమేడ్ ఎరువులో నేలమీద పడతాయి, ఇది మొలకెత్తడానికి మరియు పెరగడానికి సహాయపడుతుంది. గబ్బిలాలు విత్తనాలను పరాగసంపర్కం మరియు చెదరగొట్టడంలో సహాయపడతాయి కాబట్టి, అటవీ క్లియరెన్స్ తర్వాత తిరిగి పెరగడంలో సహాయపడటంలో కూడా అవి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.





మధ్య దక్షిణ అమెరికా అడవులలో నియోట్రోపికల్ గబ్బిలాలపై ఇటీవలి పరిశోధనలు సూచించినట్లుగా, చిన్న గబ్బిలాలు కూడా విత్తనాల వ్యాప్తిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఈ అడవులు క్లియర్ చేయబడ్డాయి మరియు ఛిన్నాభిన్నం చేయబడ్డాయి, అయితే వేట, ఆవాసాల నష్టం జింకలు మరియు మకావ్స్ వంటి పెద్ద శరీర జంతువుల కొన్ని జనాభాను తుడిచిపెట్టింది. ఈ జంతువులు లేకుండా, చాలా పెద్ద - విత్తన మొక్కలు వాటి విత్తనాలను చెదరగొట్టే మార్గం లేదని భావించారు. అయినప్పటికీ, పరిశోధకులు అడవిలో యాదృచ్ఛికంగా మరియు టెంట్మేకర్ గబ్బిలాల గుడారాల క్రింద విత్తనాల వ్యాప్తిని చూశారు. ఈ అధ్యయనాలు గుడారాల క్రింద పెద్ద విత్తనాల సంఖ్య యాదృచ్ఛికంగా సంభవించే దానికంటే ఎక్కువగా ఉన్నాయని చూపించాయి, కాబట్టి టెంట్మేకర్ గబ్బిలాలు అడవి అంతటా 44-65 పెద్ద విత్తనాల మొక్కల జాతులను చెదరగొట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

ప్రకృతి వ్యవసాయ నిపుణుడు, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు - బోధిషా వలి

గత యాభై సంవత్సరాల నుండి చేస్తున్న రసాయనిక వ్యవసాయ పద్ధతుల కారణంగా అంతరించి పోతున్న అనేక పురుగులు, కీటకాలే కాకుండా అనేక జీవజాతులు అంతరించి పోతున్నాయి, అందులో ఈ గబ్బిలాలు కూడా చేరుతున్నాయి. కాబట్టి రైతు సోదరులే కాకుండా, పర్యావరణ ప్రేమికులు, స్వచ్ఛంధ సంస్థలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై ద్రుష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో భాగంగా కాషాయాల స్థానంలో జీవన ఎరువులు, జీవ క్రిమి సంహారకాలైన బవేరియా బసియానా, మెటాజియం, వెర్టిసిలియం, మొదలైనవి మరియు మిత్ర పురుగులను ఉపయోగించి, సమీకృత వ్యవసాయ పద్దతులను అలాగే మిశ్రమ పంటల విధానాన్ని ఆచరిస్తూ జీవ వైవిధ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుకుంటూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని పండించాలని రైతన్నలను కోరుతున్నాను.